

# విశాలాంధ్ర

వైఎస్ఆర్ కడప జిల్లా | అన్నమయ్య జిల్లా

శుక్రవారం, 18 ఏప్రిల్ 2025 8 పేజీలు

# ఆటోవాలా.. పూట గడిచేదెలా.!

- పెరిగిన ఇంధనం ధరలతో మిగులు లేని వైనం
- ఆర్టీఏ, పోలీస్ అధికారుల నుంచి నిత్య వేధింపులు
- అనారోగ్యాల భారిన పడుతున్న డ్రైవర్లు

మండలానికి చెందిన మహబూబ్ బాషా అనే యువకుడు కుటుంబ ఆర్థిక పరిస్థితులు బాగ లేక 10 వ తరగతి వరకు చదివి మధ్యలోనే చదువు మానేశాడు. అనంతరం కుటుంబం పోషణ నిమిత్తం ఆటో నడుపుకుంటూ ఉపాధిని పొందుతున్నారు. జమ్మలమడుగుకు రోజు సుమారు మూడు నుండి నాలుగు ట్రిప్పులు ఆటోలు నడుపుకుంటూ రోజు కష్టపడితే ఖర్చులన్నీ పోను సాయంత్రానికి మిగిలేది 200 నుంచి 300 వరకు మాత్రమే మిగులుతోంది. పెరిగిన ఇంధన, నిత్యావసర ధరలతో మరింత దోపిడీకి గురవుతున్నారు.ఆటో డ్రైవర్లు వాపోతున్నారు. అంతేగాక రోడ్లపై నిరంతరం ప్రయాణం చేస్తుండడంతో నిత్యం రోగాల బారిన పడుతున్నట్లు ఆవేదన వ్యక్తం చేశారు. దీనికితోడు అప్పుడప్పుడు పోలీసులు, ఆర్టీఏ అధికారులు వేధింపులతో జీవన విధానం కష్టమవుతుందని వారు వాపోతున్నారు.

- విశాలాంధ్ర-జమ్మలమడుగు

ఇది జిల్లాలో ఆటోవాలాల పరిస్థితి. జిల్లాలో సుమారు 20 వేల మంది ఆటో డ్రైవర్లు ఇదే వృత్తిగా తమ జీవనంగా కొనసాగిస్తున్నారు. పొట్టకూటి కోసం తెల్లవారుజాము నుండి ఆటో నడిపితే కానీ కుటుంబం గడవని పరిస్థితి నెలకొంది. ఉదయం 6 గంటలనుండి ఆటో అడ్డాల మీదకు వస్తే సాయంత్రం 8 గంటల వరకు రోడ్డు పైనే గడపాల్సి వస్తుందని ఆటోవాలాలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రోజుకు ఒక ఆటోలో ప్రయాణికులను బట్టి 1 నుండి 5వరకు ట్రిప్పులు తిరుగుతారు. రోజుకు 200 నుండి300 మిగులుతుం దన్నారు. వాటితో ఎలా పోషించు కోవాలని ఆవేదన వ్యక్తం చేశారు. ఒక కిరాయికి ఆటో తీసుకుని నడిపే వారి పరిస్థితి

2 లో

# అభివృద్ధి కార్యక్రమాలను లక్ష్యం మేరకు పూర్తి చేయాలి

- కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి
- 3వ శనివారం స్వర్ణాంధ్ర- స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాలను పటిష్టంగా నిర్వహించాలి

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్: ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను పెండింగ్ లేకుండా నిర్దేశిత లక్ష్యం మేరకు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం విజయవాడ ఏపీ సచివాలయం నుండి ఉచిత ఇసుక సరఫరా, సోలార్ ప్రాజెక్టులకు భూసేకరణ, సమ్మర్ స్టోరేజీ ట్యాంకుల ఫిల్లింగ్ యాక్షన్ ప్లాన్, త్రాగునీటి సరఫరా, సానుకూల ప్రజా అవగాహన, ఎంఎస్ఎమ్ఈల సర్వేలతో పాటు నియోజకవర్గాలలో ఎంఎస్ఎమ్ఈ పార్కుల ఏర్పాటు, స్వర్ణ ఆంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర తదితర అంశాలపై జిల్లా కలెక్టర్లు, ఎస్పీలతో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ వీడియో

2 లో

# కూలీలకు గిట్టుబాటు పడేలా పనులు కల్పించాలి

- డ్వామా పిడి

విశాలాంధ్ర-రామాపురం: మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకంలో పనిచేసే కూలీలకు గిట్టుబాటుకూలీరోజుకు 307రూ అదే విధంగా పనులు కల్పించి పనులు చేయాలని వాడు డ్వామా పిడి వెంకటరత్నం అన్నారు. మండలంలోని హసనాపురం పంచాయతీలో చేస్తున్న ఉపాధి హామీ పథకంలో చేస్తున్న పశువుల నీరు తొట్లు పశుగ్రాస పెంపకం హార్టికల్చర్ పనులను గురువారం ఆయన పరిశీలించారు ఈ సందర్భంగా ఆయన కూలీలతో మాట్లాడారు. మూడు నెలల నుంచి తమకు డబ్బులు పడలేదని కూలీలు

2 లో

# పెండింగ్ కేసులను సత్వరం పూర్తి చేయాలి: ఎస్పీ

విశాలాంధ్ర-రాయచోటీ: జిల్లాలో పెండింగ్ కేసులను సత్వరం విచారణ జరిపి పూర్తిచేయాలని అన్నమయ్య జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు పోలీస్ అధికారులను ఆదేశించారు. రాయచోటి సబ్ డివిజన్ పరిధిలోని పోలీసు అధికారులతో గురువారం ఎస్పీ అధ్యక్షతన జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో నేర సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ పెండింగ్ లో ఉన్న కేసులపై నిశితంగా సమీక్ష జరిపి, పోలీస్ అధి,కారులకు పలు సూచనలు చేశా రు. నేర నిరూ పణలకు శాస్త్రీయ పద్ధతులను

2 లో

# ప్రభుత్వ పథకాల లక్ష్యాలను పూర్తి చేయాలి

- జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి

విశాలాంధ్ర-రాయచోటీ: ప్రభుత్వ పథకాల ప్రగతి సాధనలో వందశాతం లక్ష్యాలను పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం ఉదయం విజయవాడ ఏపీ సచివాలయంలోని సిఎస్ కాన్ఫరెన్స్ హాల్ నుంచి ఉచిత ఇసుక సరఫరా, స్వర్ణ ఆంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర తదితర అంశాలపై జిల్లా కలెక్టర్లు, ఎస్పీలతో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించి తీసుకోవాల్సిన చర్యలపై దిశా నిర్దేశం చేశారు. రాయచోటి కలెక్టరేట్ నుండి ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి, డిఆర్ఓ మధుసూదన్ రావులు పాల్గొన్నారు. అనంతరం అధికారులతో కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఈనెల 19న మూడవ శనివారం స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాలను పటిష్టంగా నిర్వహించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఉచిత ఇసుక పథకంలో భాగంగా జిల్లా అవసరాలకు తగినంత ఇసుక నిల్వలను సిద్ధం చేసుకోవాలన్నారు. వేసవిలో సమ్మర్ స్టోరేజ్ ట్యాంకులను వనరుల ద్వారా పూర్తిగా నింపుకోవాలని సూచించారు. చేపట్టిన సంక్షేమ కార్యక్రమాల అమలుపై ప్రజలలో తగిన అవగాహన కల్పించి సానుకూల దృక్పథం పెరిగేందుకు కృషి చేయాలని సూచించారు. అనంతరం వివిధ అంశాలలో తగు సూచనలు జారీ చేశారు. ఈ సమావేశంలో సంబంధిత జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# వడదెబ్బ.. జాగ్రత్త సుమా.!



వేసవిలో వడదెబ్బ తగలకుండా ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకుంటే ఆరోగ్యం కాపాడుకోవచ్చని పట్టణానికి చెందిన ప్రముఖ వైద్యులు డా. వి.కిరణ్ కుమార్ అంటున్నారు. వేసవి కాలంలో ఎండలు తీవ్రత వల్ల వడ దెబ్బ తగిలి అనేక మంది నీరసపడి పోవటం, ఆరోగ్యం క్షీణించటం, కొంత మంది మృత్యువాత పడటం మనకు తెలిసిందే. ఎండ తీవ్రత వల్ల శరీర ఉష్ణోగ్రత పెరిగి (104.9 డిగ్రీల ఫారన్ హీట్) మెదడు మీద ప్రభావం చూపుతుందని డాక్టర్ వివరించారు. దీనివల్ల మెదడులోని ఉష్ణోగ్రత నియంత్రించే కేంద్రం (హైపో థలామస్) దెబ్బతిని వడదెబ్బకు గురి అవుతారు. దీనినే 'హీట్ స్ట్రోక్' లేదా 'సన్ స్ట్రోక్' (వడదెబ్బ) అని అంటారు. ఇది ప్రమాదకరం మరియు ప్రాణాతకం. మరి వడదెబ్బ అంటే ఏమిటీ? దీని బారిన పడకుండా ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో తెలుసుకుందాం.

- విశాలాంధ్ర-జమ్మలమడుగు

**వడదెబ్బ లక్షణాలు**

చెమట పట్టకపోవటం, శరీర ఉష్ణోగ్రత పెరగడం, వణకు పుట్టడం, మగత నిద్ర లేదా, కలవరింతలు, ఫిట్స్ లేదా పాక్షికంగా అపస్మారక స్థితికి వెళ్లటం జరుగుతుంది.

2 లో

# ఆటోవాలా పూట గడిచేదెలా.?

**పెరిగిన ధరలతో ఇబ్బందులు పడుతున్నం**
**- మహబూబ్ బాషా, ఆటోడ్రైవర్**

పెరిగిన ధరల వల్ల ఆటో నడిపే పరిస్థితి లేదు. రోజు వచ్చే డబ్బులతో ఇల్లు గడవడం కష్టంగా మారింది. అందులో ఆటో నెలవారి కంతులు చెల్లించాలంటే అప్పులు తెచ్చి చెల్లిస్తున్నాం. పెట్రోల్ డీజిల్ ధరలు పెరగడం వల్ల పూట గడవడం గగనంగా మారింది. పిల్లలను పాఠశాలలో చదివించుకునే పరిస్థితి లేదు. ప్రభుత్వం తమలాంటి వారికి రుణాలు ఇచ్చే ఆదుకోవాలి.

మరీ దారుణంగా ఉంటుంది. ఆటో యజమానికి రోజుకు ఇవ్వాల్సినవి కచ్చితంగా ఇచ్చి తీరాల్సిందే. నిత్యం ప్రయాణికులతో ఒళ్ళు హూనం చేసుకుంటూ జీవనాన్ని నెట్టుకొస్తున్న ట్లు వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**వారి డిమాండ్లు ఇవే..**
రుణ సౌకర్యం కల్పించి, ఆటో ఇప్పించాలి. ఇఎస్ఐ కార్డులు అందించాలి. ఆర్టిఏ పోలీసు లు అధికారులు వేధింపులు ఆపాలి. 50 ఏ ళ్లు నిండిన వారికి పింఛన్ ఇవ్వాలి. ఉచిత ఇన్సూరెన్స్ కల్పించాలి. ప్రమాద బీమా వర్తింపచేయాలి. ఉచితంగా లైసెన్స్ ఇవ్వాలి.

**సంక్షేమ బోర్డు ఏర్పాటు చెయ్యాలి**
**- ప్రసాద్ సిపిఐ, జమ్మలమడుగు**

పెట్రోల్ డీజిల్ ధరలు తగ్గించాలి. వాటిని జీఎస్టీ పరిధిలోకి తీసుకురావాలి. ఆటోవాలాల సంక్షేమానికి సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలి. ఆటో కార్మికులకు రుణ సౌకర్యం కల్పించి ఆటోలు ఇప్పించాలి. ప్రమాద బీమా సౌకర్యాన్ని ప్రభుత్వమే కనిపించాలి. పెట్రోల్ డీజిల్ ధరలు పెరగడంతో ఆటో కార్మికులు తీవ్రంగా ఇబ్బందులకు గురవుతున్నారు. థర్డ్ పార్టీ ఇన్సూరెన్స్ పెరిగింది. సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం ట్రాన్స్పోర్ట్ లైసెన్స్ కలిగిన ప్రతి డ్రైవర్ వాహనాలు నడుపుకోవచ్చు అనే తీర్పులో పేర్కొంది. అధికారులు అది పాటిం చకుండా అపరాధ రుసుము వసూలు చేస్తున్నారు. నాన్ ట్రాన్స్పోర్ట్ వాహనాలపై పోలీసులు, ఆర్టీఏ అధికా రులు భారీ జరిమానాలు వసూలు చేయ కుండా చూడాలన్నారు. ఆటో అడ్డాలు ఒకటి రెండు చోట్ల తప్ప ఎక్కడా లేకపోవడంతో ఆటో కార్మికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

# వడదెబ్బ.. జాగ్రత్త సుమా.!

మొదటి పేజీ తరువాయి..

**వడదెబ్బ తగలటానికి ముఖ్య కారణాలు**

వడదెబ్బ తగలడానికి ముఖ్యంగా రెండు కారణాలు ఉన్నాయి. అవి శరీరంలో ఎక్కువ వేడి ఉత్పత్తి కావడం, శరీరం ఉష్ణాన్ని కోల్పోవడం జరుగుతుంది. వాతావరణం వేడిమికి శరీరం ఎక్కువసేపు గురి కావడటం వల్ల చెమట పట్టి శరీరంలోని లవణాలు (సోడియం క్లోరైడ్) తగ్గిపోవడం, లేక శరీరంలో నీటి నిష్పత్తి తగ్గిపోవడం సంభవిస్తుంది. అధిక ఉష్ణోగ్రత

ఉన్న ప్రదేశాల్లో ఎక్కువ శ్రమతో కూడిన పనులు చేస్తున్నప్పుడు ప్రతిగంటకు మూడు లేక నాలుగు లీటర్ల నీటిని చెమట రూపంలో మన శరీరం కోల్పోతుంది. 65 ఏళ్ల వయస్సు పైబడిన వారు, గర్భిణులు, పాలు ఇచ్చే తల్లులు. పసి పిల్లలు, ఆనారోగ్యంతో బాధపడుతున్న వారు ఉదాహరణకు గుండె జబ్బులు, అధిక రక్తపోటు ఉన్న వారు.

**వడదెబ్బ తగలకుండా ముందుగా తీసుకోవాల్సిన జాగ్రత్తలు**

ఎండలో బయటకు వెళ్లేటపుడు గొడుగు వాడ టం, తెలుపు రంగు, పలుచటి చేనేత వస్త్రాల ను ధరించటం, తలకు టోపీ లేదా రుమాలు వాడడం, వేడిగాలులు తగలకుండా చూసుకో వడం చేయాలి. ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు ఆరు బయట అధిక శారీరక శ్రమతో కూడిన పని చేయ కుండా ఉండడం మంచిది. శీతల పానీయ ములు, మంచు ముక్కలు తీసుకుంటే గొంతుకు సంబంధిం చిన అనారోగ్యం ఏర్పడుతుంది. కాబట్టి తీసు కోకుండా ఉండాలి. ఇంటి నుండి బయటకు వెళ్లేటప్పుడు ఒక గ్లాసు మంచినీరు తాగటం, వీలైనన్ని సార్లు మంచినీరు తాగాలి. అనారో గ్య సమస్యలు ఏర్పడితే వెంటనే వైద్యుడిని సంప్రది ంచాలి. ఎండలో తిరిగే సమయంలో చల్లని నిమ్మరసం, కొబ్బరి నీళ్లు తాగటం, చల్లని మంచినీరు తాగడం చేయాలి.

## మహబూబ్‌బాషాకు అభినందనలు వెల్లువ

**విశాలాంధ్ర-పులివెందుల:** నామినెటెడ్ స్టేట్ హజ్ హౌస్ కమిటీ మెంబర్ గా నియామకమైన షేక్. మహబూబ్ బాషా కు అభినందనలు వెల్లువయ్యాయి. గురు వారం ఆయన స్వగృహం నందు మైనార్టీ యువకుల నమాజ్ టోపీలు కలుసుకుని పూలమాలలతో సన్మానించి, శాలువాతో సత్కరించారు. బాషాకు అభినందనలు తెలిపిన వారిలో పట్టణ తెలుగు యువత మాజీ ప్రధాన కార్యదర్శి షేక్.సమద్, టి.ఎన్.ఎల్.ఎఫ్ షేక్. అక్రమ్, మహబూబ్ భాషా, హుస్సేన్, షరీఫ్, ఖలీద్, ఇర్ఫాన్, సాల్మాన్, ఫయాజ్, మస్తాన్, ఖాదర్ మరి కొంత మంది మైనార్టీ యువకులు ఉన్నారు.

## అప్పుల బాధ తాళలేక రైతు ఆత్మహత్య

**విశాలాంధ్ర-ముద్దనూరు:** మండల పరిధిలోని ఉప్పలూరు గ్రామంలో అప్పుల బాధ తాళలేక రైతు ఆత్మహత్య చేసుకున్నారని ఎస్.ఐ మైనుద్దీన్ తెలిపారు. ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం మడక రామకృష్ణుడు (49) అనే అతను పొలం పనులు చేసుకుంటూ జీవనం సాగించేవారు. వ్యయసాయం లో పెట్టుబడులు పెట్టి లాభాలు రాక అప్పులు ఎక్కువగా కావడంతో గోవిందు నాగేశ్వర రావు పొలములో వేపచెట్టుకి ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకోవడంతో రైతు భార్య లక్ష్మీదేవి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తామని ఎస్ఐ మైనుద్దీన్తె తెలిపారు.

## పెండింగ్ కేసులను సత్వరం పూర్తి చేయాలి: ఎస్పీ

**మొదటి పేజీ తరువాయి..**
పాటిస్తూ, ఆధునిక టెక్నాలజీని ఉపయోగించి నేర పరిశోధన చేయాలని, అలవాటు పడిన నేరస్తులకు షీట్ తెరవాలని, పెండింగ్ కేసులు త్వరిత గతిన పరిష్కరించాలన్నారు. గతంలో అసాంఘిక కార్యకలాపాలు నిర్వహించిన వారి కదలికలపై నిఘా ఉంచాలన్నారు. మిస్సింగ్ కేసులపై ప్రత్యేక దృష్టి సారించి అత్యధిక ప్రాధాన్యతతో ఆచూకీ కనుగొని వారి కుటుంబ సభ్యుల చెంతకు చేర్చేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ (పరిపాలన) యం.వెంకటాద్రి, రాయచోటి సబ్ డివిజన్ పరిధిలోని సీఐలు, ఎస్ఐలు సంబంధిత పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## కూలీలకు గిట్టుబాటు కూలి పడేలా పనులు కల్పించాలి

**మొదటి పేజీ తరువాయి..** ఆయన దృష్టికి తీసుకు వచ్చారు డబ్బులు పడని మాట వాస్తవమేనని వారం రోజుల్లో డబ్బులు కూలీల ఖాతాలో జమవుతాయని తెలిపారు రైతులకు కావాల్సిన హార్టికల్చర్ పశువుల నీటితొట్లు పశుగ్రాస పెంపకం పనులను రైతులకు కల్పించడం జరిగిందన్నారు రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఈ నెల చివరకి పనులు పూరి చేయాలన్నారు ఏపీఓ పెంచలయ్య సమాధానం ఇస్తూ మండలానికి 69 నీటితోడ్లు మంజూరు కాగా ఇప్పటికే 35 నీటి తొట్లు పూర్తి చేశామన్నారు. ఆయన వెంట ఏపిడి లక్ష్మీ నరసయ్య ఏపీ పెంచలయ్య ఈసి ఓబులేసు టిఏ చంద్రశేఖర్ ఫీల్డ్ అసిస్టెంట్ రవిశంకర్ రెడ్డి పక్కిర్ రెడ్డి అల్లాబకాష్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీసాయి ఇంజనీరింగ్ కళాశాలలో వీడ్కోల సభ

**విశాలాంధ్ర-రాయచోటి:** శ్రీసాయి ఇంజనీ రింగ్ కళాశాల విద్యార్థుల వీడ్కోల సభ విజ యవంతంగా నిర్వహించారు. గురువారం మేనేజ్మెంట్ విభాగం విద్యార్థుల ఆశయాలకు అభిరుచికి వారు చదువుకున్న కళాశాలలో వి ద్యార్థులందరికీ గుర్తుండే విధంగా వీడ్కోలు సభ నిర్వహించడం హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కళాశాల అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ ఎం.సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ ప్ర పంచం వేగంగా మారుతున్న ఈ యుగంలో, ప్రతి రంగంలోనూ సమర్థత, వ్యూహాత్మక ఆలోచన, నాయకత్వం అవసరాలను తీర్చ గల శక్తి, మేనేజ్మెంట్ విద్యలో ఉందని అభి ప్రాయపడ్డారు. మేనేజ్మెంట్ విద్య అనేది కేవ లం ఉద్యోగ సాధన మార్గం మాత్రమే కాకుం డా అది సమాజ నిర్మాణానికి ఒక శక్తివం తమైన సాధనంగా గుర్తించాలని అభిలాషిం చారు. మేనేజ్మెంట్ విభాగాధిపతి కే.ఇంతి యాజ్ మాట్లాడుతూ డిజిటల్ యుగం ప్రారంభమైన తర్వాత, ఆన్లైన్, హైబ్రిడ్ మోడళ్లలో మేనేజ్మెంట్ కోర్సులు అందుబాటు లోకి రావడంతో, మేనేజ్మెంట్ విద్య మరింత విద్యార్థులకు చేరువైందని, ఇందులో నూతన ధోరణులు డేటా ఎనాలిటిక్స్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, సస్టైనబిలిటీ, స్టార్టప్ కల్చర్ విద్యార్థులలో నూతన ఆలోచనలను పెంపొం దించడంలో కీలక పాత్ర పోషిస్తున్నాయని తెలియజేశారు. ఈ సందర్భంగా విద్యార్థిని విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ బాలాజీ, వివిధ విభాగాధిప తులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

## ఎస్సీ కార్పొరేషన్ రుణాలకు దరఖాస్తు చేసుకోండి

**విశాలాంధ్ర-సంబేపల్లె:** మండల వ్యాప్తంగా ఎస్సీ కార్పొరేషన్ రుణాల కోసం అభ్యర్థుల దరఖాస్తు చేసుకోవాలని ఎంపీడీవో రామచంద్ర గురువారం తెలిపారు. 10:05: 2025 తేదీలోపు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. వివిధ యూనిట్ల కొరకు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. మండల వ్యాప్తంగా అన్ని గ్రామాలకు చెందిన అభ్య ర్థులు దరఖాస్తు గడువు ముగిసిన తర్వాత మండల పరిషత్ కార్యాలయంలో బ్యాంకు అధికారుల సమక్షంలో ఇంటర్వ్యూలు నిర్వ హించి అర్హులైన అభ్యర్థులను ఎంపిక చేయ డం జరుగుతుందన్నారు. అభ్యర్థులు ఈ అవ కాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## అభివృద్ధి కార్యక్రమాలను లక్ష్యం మేరకు పూర్తి చేయాలి

మొదటి పేజీ తరువాయి..

కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించి తీసుకోవాల్సిన చర్యలపై దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమానికి స్థానిక కలెక్టరేట్ బోర్డు మీటింగ్ హాలు నుండి జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి, జిల్లా ఎస్పీ అశోక్ కుమార్, జేసీ అదితి సింగ్ హాజరయ్యారు. సీఎస్ వీసీ ముగిసిన అనంతరం అధికారులతో కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఈనెల 19న మూడవ శనివారం స్వర్ణఆంధ్ర - స్వచ్ఛఆంధ్ర కార్యక్రమాలను పటిష్టంగా నిర్వహించాలన్నారు. ఈ మాసం లో "ఎలక్ట్రానిక్ వ్యర్థాల రీసైక్లింగ్"(ఈ వేస్ట్ రీసైక్లింగ్) అంశంతో పారిశుద్ధ కార్యక్రమాలను నిర్వహించాలన్నారు. ప్రభుత్వం సూచించిన మేరకు.. ఎలక్ట్రానిక్ వ్యర్థాలను సేకరించి.ప్రోగు చేసేందుకు నగరంలోని ఒక అనువైన ప్రాంతాన్ని ఎంపిక చేయాలన్నారు. వేస్ట్ మేనేజ్మెంట్ అంశానికి సంబందించి సంబందిత శాఖల నిపుణులతో ఒక వర్క్ షాపు కూడా నిర్వహించాలని కేఎంసి కమీషనర్ కు సూచించారు. జిల్లా అంతట పరిశుభ్రత కార్యక్రమాలను పటిష్టంగా నిర్వహించాలని, తడి పొడి చెత్తలపై ప్రజల్లో అవగాహన పెంచాలని సూచించారు. ఈ వేస్ట్ ఎక్కువగా పట్టణ ప్రాంతాల్లో ఉంటుందని దాని పునర్వినియోగంపై ప్రజల్లో అవగాహన చైతన్య కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఉచిత ఇసుక పథకంలో భాగంగా జిల్లా అవసరాలకు తగినంత ఇసుక నిల్వలను సిద్ధం చేసుకోవాలన్నారు. వేసవిలో జిల్లాలో ఎక్కడ కూడా త్రాగు నీటి ఎద్దడి తలెత్తకుండా అధికారులు ముందస్తుగా తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో కడప మున్సిపల్ కమిషనర్ మనోజ్ రెడ్డి, జెడ్పి సీఈవో ఓబులమ్మ, డిపివో రాజ్యలక్ష్మి, పరిశ్రమల శాఖ జీఎం చంద్ బాషా, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## భారత ప్రభుత్వం వక్ఫ్ బిల్లును తిరస్కరించాలి

**- తహాఫూజ్ ఏ వక్ఫ్ (పరిరక్షణ) జాయింట్ యాక్షన్ కమిటీ**

**విశాలాంధ్ర-కడప కార్పొరేషన్:** కడప నగరం లోని రామరాజు పల్లె దగ్గర ఉన్న షాహి మ హల్ కళ్యాణ మండపంలో వక్ఫ్ బిల్లును వెం టనే తిరస్కరించాలని కోరుతూ రౌండ్ టేబుల్ సమావేశాన్ని తహాఫూజ్ (పరిరక్షణ) వక్ఫ్ జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో జిల్లా స్థాయిలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆస్థాన ఏ షహమీరియా దర్గా పీఠాధిపతి హజరత్ సయ్యద్ షా హుసేని భాష షామీరి సాహెబ్, మత గురువు హజరత్ వలివుల్లా హుసేని సాహెబ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇస్లాంలో వక్ఫ బోర్డ్ అంటే ముస్లింలు గతంలో తమ భూములను ప్రభుత్వ వక్ఫ్ బోర్డు కు దానం చేసిందని, అటువంటి దానం చేసిన భూము లను ప్రభుత్వము వక్ఫ్ బిల్లును ఆమోదించ కూడదని, ఇంకా ప్రభుత్వము దానికి ఉన్నత ముగా తీసుకెళ్లే లాగా చేయాలని తెలిపారు. మన భారతదేశంలో భారతీయులంతా కలిసి మెలిసి ఆనాటి కాలం నుండి ఇప్పటివరకు జీవిస్తూ ఇతర దేశాలకు ఆదర్శంగా నిలుస్తుం దన్నారు. ఇప్పుడు ప్రవేశించిన వక్ఫ్ బిల్లును వెంటనే తిరస్కరించి ముస్లింలకు అండగా నిలువాలన్నారు. ఇంకా పలువురు ప్రముఖులు వక్ఫ్ గురించి అవగాహన పరుస్తూ, వెంటనే వ క్ఫ్ బిల్లును రద్దు చేయాలని కోరారు. ఈ కార్య క్రమంలో తహఫూజ్జ్ (పరిరక్షణ) వక్ఫ్ జాయిం ట్ యాక్షన్ కమిటీ చైర్ పర్సన్ ముఫ్తి సయిద్ అహ్మద్ బాక్వి, కన్వీనర్ సయ్యద్ అబ్దుల్ రెహ మాన్ బగ్దాది, సయ్యద్ సిరాజుద్దీన్ బుఖారి, ముఫ్తి సయ్యద్ గౌస్ అహ్మద్, మౌలానా మొగల్ మస్తాన్, మొహమ్మద్ వలి భాష, ముస్లిం ప్రముఖులు, మజీద్ కమిటీ సభ్యులు, దర్గా కమిటీ సభ్యులు, మౌల్వీలు, ముఫ్తీలు, నాయకులు అమిర్ బాబు, జిలాని భాష, మన్సూర్ అలీ ఖాన్, ఖాజాపీర్, జియావుద్దీన్, రాజకీయ నాయకులు, కమిటీ సభ్యులు, ముస్లిం సోదరులు తదితరులు పాల్గొన్నారు.

## వడదెబ్బ పట్ల అప్రమత్తంగా ఉండాలి

**విశాలాంధ్ర-వాయల్పాడు:** మండలంలోని చింతపర్తి పిహెచ్‌సి పరిధిలోని ఇట్లంవారి పల్లిలో బుధవారం డాక్టర్ జులై కా బేగం, హెల్త్ ఎడ్యుకేటర్ మహమ్మద్ రఫీల ఆధ్వర్యంలో 104సేవలలో భాగంగా క్షయ, కుష్ఠ, ఎయిడ్స్, సికిల్ సెల్ రక్తహీనత, రక్తదానం, అందరికి క్యాన్సర్ పరీక్షలపై అవగాహన కల్పించారు. వారు మాట్లాడుతూ రెండు వారాలకు పైబడి దగ్గు ఉండుట, ఆయాసం, ఛాతిలో నొప్పి, దగ్గినపుడు గళ్ళ వచ్చుట, రక్తం గళ్ళలో కన్పించడం, బరువు తగ్గడం, ఆకలి లేక పోవడం వంటి లక్షణాలు ఉంటే అది టిబి జబ్బు అని అనుమానం ఉన్నప్పుడు దగ్గర్లో ఉన్న ఆరోగ్య కేంద్రంలో చూపించుకోవాలన్నారు. విచ్చలవిడి శృంగారం హెచ్ఐవి ఎయిడ్స్‌కు నాంది అని జీవిత భాగస్వామితోనే లైంగిక జీవితం గడపాలని అన్నారు. నొప్పి, నవ్వ, స్పర్శ లేని మచ్చలు కుష్ఠ వ్యాధి కావచ్చు కావున సమీప ఆరోగ్య కేంద్రంలో ఇటువంటి మచ్చలు ఉన్న వారు పరీక్ష చేయించుకుని ఒకవేళ నిర్ధారణ ఐతే చికిత్స పూర్తిగా ఉచితంగా ఇస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో పర్యవేక్షకులు సుధాకర్, ఎమ్ఎల్‌హెచ్‌పి మౌనిక, ఏఎన్ఎమ్ రాణి, ఆశా కార్యకర్తలు కిరణ్, నీలావతి పాల్గొన్నారు.

## నారాయణరెడ్డి పెద్దకర్మ క్రతువులో పాల్గొన్న తులసిరెడ్డి



**విశాలాంధ్ర-పులివెందుల:** వేంపల్లి మండల విశాలాంధ్ర విలేకరి అమర్‌నాథ్ రెడ్డి తండ్రి కరిమిరెడ్డి నారాయణరెడ్డి అనారోగ్యంతో ఇటీవల స్వర్గస్థులయ్యారు. ఈ క్రమంలో నారాయణ రెడ్డి పెద్దకర్మ క్రతువు గురువారం పాములూరు గ్రామంలో నిర్వహించారు. స్వర్గీయ నారాయణరెడ్డి కుమారులు అమర్‌నాథ్ రెడ్డి, ఆదినారాయణ రెడ్డి, కుటుంబ సభ్యులను, బంధుమిత్రులను తులసిరెడ్డి పలకరించారు. ఈ కార్యక్రమానికి రాజ్యసభ మాజీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ తులసిరెడ్డి, కాంగ్రెస్ నాయకులు ఉత్తన్న, వినయ్, నాగరాజు, రమణ తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

**విశాలాంధ్ర-పులివెందుల:** పట్టణ పరిధిలోని టీడీపీ కార్యాలయంలో గురువారం 57 మంది లబ్ధిదారులకు గాను 45లక్షల 62 వేల691 రూపాయల సీఎం సహాయనిధి చెక్కులను తుంగభద్ర హైలెవల్ కమిటీ చైర్మన్ మారెడ్డి జోగిరెడ్డి లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా మారెడ్డి జోగిరెడ్డి మాట్లాడుతూ ఆరోగ్యశ్రీ పథకంలో వర్తించని రోగాలకు తమ సొంత ఖర్చులతో వైద్యం చేయించుకున్న నిరుపేదలైన కుటుంబాలకు సీఎం సహాయనిధి ద్వారా ఆదుకోవడం ఎంతో గర్వించదగ్గ విషయమని అన్నారు. లబ్ధి పొందిన కుటుంబాల తరపున అలాగే నియోజకవర్గ ప్రజల తరపున సీఎంకు కృతజ్ఞతలు తెలిపారు.

# లేజర్ రిఫ్రాక్టివ్ సర్జరీపై అపోహలు విడనాడాలి

**విశాలాంధ్ర-కడప:** లేజర్ రిఫ్రాక్టివ్ సర్జరీపై అపోహలు విడనాడాలని, లేజర్ రిఫ్రాక్టివ్ సర్జరీ అనేది లేజర్ సోర్స్‌ను ఉపయోగించి కళ్ళల్లోని కార్నియా వొంపును సరిదిద్దడం ద్వారా రోగికి కళ్ళద్దాల అవసరం లేకుండా సహాయపడే ఓ ప్రక్రియ అని ఎల్వీపీఈఐ నేత్ర వైద్య నిపుణులు డాక్టర్ శశిబిందు తెలిపారు. ఈ మేరకు గురువారం నగరంలోని ఎల్వీ ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ వైయస్ రాజశేఖర్ రెడ్డి క్యాంపస్ లో లేజర్ రిఫ్రాక్టివ్ సర్జరీపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ శస్త్రచికిత్సను సాధారణంగా మైయోపియా (హ్రస్వ దృష్టి), హైపర్ మెట్రోపియా (దూర దృష్టి లోపం), ఆస్టిగ్మాటిజం (వక్రదృష్టి)లను సరిచేయడానికి చేయబడుతుందన్నారు. రోగి వయస్సు కనీసం 21 సంవత్సరాలు అయివుండాలని, కనీసం ఒక సంవత్సరం పాటు స్థిరమైన దృష్టిని కలిగివుండాలని, అపవర్తన దోషం అతితక్కువగానూ, మితంగానూ ఉండాలని, రోగి కళ్ళు మంచి మందంగల కార్నియాలను కలిగివుండాలని, నీటికాసులు, కెరాటోకోనస్ లేదా కంటి శుక్లం లాంటి ఇతర కంటి వ్యాధులు ఉండకూడదన్నారు. లేజర్ రిఫ్రాక్టివ్ సర్జరీ ద్వారా 20/25 లేదా అంతకంటే మెరుగైన (కళ్ళద్దాలు లేకుండా డ్రైవింగ్ చేయగలిగేంత స్పష్టంగా చూడగలిగే) దృష్టిని పొందడం, అద్దాలపై ఆధారపడటాన్ని తగ్గించడం, చూపును త్వరిత గతిలో తిరిగి పొందడం, ఇలా ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయన్నారు. లేజర్ రిఫ్రాక్టివ్ సర్జరీలు అనేక రకాలుగా ఉన్నాయని, కంటి నిర్దిష్ట అవసరాల ఆధారంగా నేత్ర వైద్యులు సూచిస్తారన్నారు. లేసిక్ (లేజర్-అసిస్టెడ్ ఇన్ సిటు కెరాటోమిలేసిస్), పిఆర్‌కె (ఫోటోరిఫ్రాక్టివ్ కెరాటెక్టమీ), స్మైల్ (స్మాల్ ఇన్సిషన్ లెంటిక్యుల్ ఎక్స్‌ట్రాక్షన్), విధానాలు ఉంటాయన్నారు. రిఫ్రాక్టివ్ సర్జరీ అనేది ఎటువంటి నొప్పి ఉండదన్నారు. ఈ సర్జరీ ప్రక్రియలో లక్షలాది మంది సంతృప్త రోగులతో, లేసిక్ 30సంవత్సరాలకు పైగా నిర్వహించ బడుతోందన్నారు. ఈ చికిత్స ద్వారా దీర్ఘకాలిక ఫలితాలు చాలా ఉన్నాయన్నారు. ఈ చికిత్స జరిగిన తర్వాత ఇకపై ఎప్పటికీ కళ్ళద్దాలు ధరించాల్సిన అవసరం ఉండదు అని చెప్పారు. లేజర్ రిఫ్రాక్టివ్ సర్జరీ అనేది అందరికీ ఒకే విధంగా పనికొచ్చే పరిష్కారం కాదని, సరైన ప్రక్రియను నిర్ణయించడానికి అనుభవజ్ఞులైన నేత్ర వైద్యులను సంప్రదించడం అవసరమని తెలిపారు.

## హజ్ కమిటీ మెంబరుగా మహబూబ్ బాషా

**విశాలాంధ్ర-పులివెందుల:** పులివెందుల పట్టణానికి చెందిన షేక్ మహబూబ్ బాషా స్టేట్ నామిటేడ్ హజ్ కమిటీ మెంబరుగా నియమితులయ్యారు. ఆ మేరకు కూటమి ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.ఏపి హజ్ కమిటీ యాక్ట ప్రకారం 13మంది హజ్ కమిటీ సభ్యులను నామినేట్ చేస్తూ ప్రభుత్వం గురువారం ఉత్తర్వులు జారీచేసింది. వారందరూ 3 సంవత్సరాలు ఈ పదవుల్లో కొనసాగుతారని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ఈ సందర్భంగా షేక్ మహబూబ్ బాషా మాట్లాడుతూ నాపై నమ్మకం ఉంచి, 28 సంవత్సరాలు టీడీపీ ప్రయాణంలో ఒక సామాన్య కార్యకర్త గా, పట్టణ ప్రధాన కార్యదర్శిగా 2014 నుండి 2019 వరకు 2సార్లు కంటిన్యూగా పట్టణ అధ్యక్షుడిగా 2022లో రాష్ట్ర మైనార్టీ అధికార ప్రతినిధిగా ఇప్పుడు 2025లో స్టేట్ నామినేటెడ్ హజ్ కమిటీ మెంబెర్‌గా నా నియామకానికి సహకరించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి, నారా లోకేష్‌కి పులివెందుల పట్టణ ఇంచార్జ్ బీటెక్ రవికి, తన తోటి మిత్రులకు రుణపడి ఉంటానని, పార్టీ అభివృద్ధి ధ్యేయంగా ప్రజలకు సేవలు అందిస్తూ మళ్లీ 2029లో చంద్రబాబు నాయుడు మళ్ళీ ముఖ్యమంత్రి చేసుకునేందుకు తన వంతు శక్తివంచన లేకుండా పార్టీ కోసం కృషి చేస్తామని ఈ సందర్భంగా మహబూబ్‌బాషా వెల్లడించారు.

## విద్యుత్ షాక్‌తో పాడి ఆవు మృతి

**విశాలాంధ్ర-రామసముద్రం:** విద్యుత్ షాక్‌తో పాడి ఆవు మృతి చెందిన సంఘటన గురువారం మండలంలో జరిగింది. బాధితుని కథనం మేరకు వివరాలు.. మానేవారిపల్లి పంచాయతీ దాసిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన దాము తన ఇంటి సమీపంలో పాడి ఆవును కట్టి వేశాడు. గాలి బుధవారం కురిసిన వర్షానికి సమీపంలోని చెట్టు విద్యుత్ స్తంభం ఒకేసారి పాడి ఆవుపై పడ్డాయి. విద్యుత్ సరఫరా ఉండడంతో పాడి ఆవు మృతి చెందినట్లు తెలిపాడు 80 వేల రూపాయలు విలువచేసే పాడి పశువు మృతి చెందడంతో ఆర్థికంగా నష్టపోయానని ఆవేదన వ్యక్తం చేశాడు. అధికారులకు జరిగినష్టాన్ని నివేదించినట్లు తెలిపారు. ప్రభుత్వం తనను ఆర్థికంగా ఆదుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నాడు.

# లింగాలలో అరటి రైతుల ఆక్రందన

**- నష్టపరిహారం కోసం ఎంపీ అవినాష్ రెడ్డి డిమాండ్**

**విశాలాంధ్ర-లింగాల:** లింగాల మండలంలో సోమవారం వీచిన ఈదురుగాలులు అరటి రైతుల జీవనాధారాన్ని కబళించాయి మూడు వారాల క్రితం వీచిన ఈదురు గాలులు వడగండ్ల వానలకి 1420 ఎకరాల్లో అరటి పంట నాశనమైంది. ఈ నష్టం నుంచి రైతులు కోలుకోకముందే, తాజాగా మరోసారి సోమవారం వీచిన ఈదురుగాలులు మిగిలిన పంటను కూడా ధ్వంసం చేశాయి. ఈ మూడు వారాల్లో మండలంలో మొత్తం 2150ఎకరాల్లో పంట నష్టం జరిగినట్లు అధికారులు నిర్ధారించారు. ఈ భారీ విపత్తు రైతులను అప్పుల ఊబిలో ముంచెత్తింది. కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి దెబ్బతిన్న అరటి పంటలను పరిశీలించి, రైతుల దుస్థితిని స్వయంగా చూసి ఆవేదన వ్యక్తం చేశారు. పాత్రికేయులతో మాట్లాడుతూ, "ఒక్కో ఎకరం అరటి సాగుకు రైతుకు 1.5లక్షల నుంచి 2లక్షల రూపాయలు ఖర్చు అవుతాయి. మూడు వారాల్లో 42 కోట్ల రూపాయలకు పైగా నష్టం వాటిల్లింది. ఇంత భారీ నష్టాన్ని భరించలేని రైతులను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలి," అని ఆయన డిమాండ్ చేశారు.ప్రభుత్వం ప్రకటించిన ఇన్‌పుట్ సబ్సిడీ గురించి మాట్లాడుతూ, అవినాష్ రెడ్డి తీవ్ర విమర్శలు గుప్పించారు. "ప్రభుత్వం ఎకరాకు 14 వేల రూపాయలు హెక్టర్‌కి 35,000రూపాయల ఇన్పుట్ సబ్సిడీ ఇస్తామని చెప్పింది. కానీ, నష్టపోయిన పంటను క్లీన్ చేయడానికే ఎకరాకు 20వేల నుంచి 25వేల రూపాయలు ఖర్చవుతాయి. ఈ ఇన్పుట్ సబ్సిడీతో కనీసం క్లీనింగ్ ఖర్చు కూడా రాదు. మూడు వారాల క్రితం పంట నష్టపోయిన రైతులకు మార్చి 31 లోపు ఇన్పుట్ సబ్సిడీ ఇస్తామని చెప్పిన ప్రభుత్వం, ఇప్పటివరకు ఒక్క రైతుకు కూడా సాయం చేయలేదు," అని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. 'చెట్లు నేలకొరిగినప్పుడు గాలి వేగం ఎంత ఉందనేది ప్రామాణికం కాదు. పంట నష్టమైందనేది మాత్రమే పరిగణనలోకి తీసుకోవాలి. రెవెన్యూ, హార్టికల్చర్ అధికారులు ఫోటోలతో సహా "క్రాప్ లాస్ ఇన్ఫ్యూమనేషన్" అప్లోడ్ చేసి నష్టానికి సంబంధించి ప్రభుత్వానికి నివేదికలు పంపారు. కాబట్టి, పనిచేయని వెదర్ స్టేషన్ డేటాను పక్కనపెట్టి, పంట నష్టాన్ని ఆధారంగా తీసుకుని రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీతో పాటు బీమా కూడా అందించాలి," అని అవినాష్ రెడ్డి గట్టిగా డిమాండ్ చేశారు. బీమా, సబ్సిడీ రెండూ కలిస్తేనే రైతులకు కనీసం 40% నష్టం భర్తీ అయ్యే అవకాశం ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. 'కేవలం ఇన్పుట్ సబ్సిడీ ఇచ్చి సాకులు చెప్పడం కాదు, ప్రభుత్వం ముందుకొచ్చి రైతులకు న్యాయం చేయాలి ఇన్పుట్ సబ్సిడీతో పాటు భీమా కూడా ఇవ్వాలి అని ఆయన రైతుల తంఫున గట్టిగా డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో రైతులతో పాటు పులివెందుల నియోజకవర్గ రైతు విభాగం అధ్యక్షుడు సారెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, లింగాల వైఎస్ఆర్సీపీ మండల కన్వీనర్ అంబకపల్లి బాబు రెడ్డి, మాజీ సింగిల్ విండో అధ్యక్షుడు అలవలపాటి శ్రీనివాసులు రెడ్డి, లింగాల మండల యూత్ కన్వీనర్ అలవలపాటి మనోహర్రెడ్డి, మండలస్థాయి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## హజ్ రాష్ట్ర కమిటీ సభ్యునిగా పఠాన్ ఖాదర్ ఖాన్

**విశాలాంధ్ర-మదనపల్లి:** రాష్ట్ర హజ్ కమిటీ సభ్యునిగా పఠాన్ ఖాదర్ ఖాన్ నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. పటాన్ ఖాదర్ ఖాన్ టీడీపీ ఆవిర్భావం నుంచి కుటుంబంలో వారి నాన్న చురుకైన పాత్ర గ్రామంలో నిర్వహి స్తూ పోతుబోలు గ్రామ ఉపసర్పంచ్‌గా పదవి నిర్వహించారు. అదే క్రమంలో పటాన్ ఖాదర్ ఖాన్ బిటి కళాశాలలో విద్య అభ్యసించినప్పుడు నుంచి పార్టీలో చురుకైన పాత్ర కొనసాగిం చేవారు. అనంతరం పోతుబోలు సర్పంచ్‌గా రాష్ట్ర సర్పంచుల కార్యదర్శిగా బాధ్యతలు చేపట్టారు. అంతేకాకుండా సేవాగుణంలో తమ వంతు సహాయ సహకారాలు కరోనా సమయంలో అందించిన మానవ దృక్పథం గల వ్యక్తి తెలుగుదేశం పార్టీ కార్యక్రమాలలో తమ వంతుగా సహాయ సహకారాలు అందించారు అంతేకాకుండా చంద్రబాబు నాయుడు పై అంగళ్ళులో పెట్టిన కేసులలో 45రోజులు జైలు జీవితం పార్టీ కోసం గడిపిన ఏకైక వ్యక్తి పటాన్ ఖాదర్‌ఖాన్ ఇతని పార్టీలో క్రమశిక్షణ చూసి సీఎం చంద్రబాబు హజ్‌కమిటీ సభ్యులుగా నియమించడం టీడీపీ కార్యకర్తలలో సంబరా లు జరుపుకున్నారు. పలువురు ఖాదర్‌ఖాన్‌కు శుభాకాంక్షలు తెలిపారు.

## ఎన్ఎమ్‌యుఎ నిరసన

**విశాలాంధ్ర-పులివెందుల:** స్థానిక ఏపీఎస్ ఆర్టీసీ డిపో ఎదుట గురువారం ఎన్ఎమ్‌యుఎ నిరసన వ్యక్తం చేసింది. సెంట్రల్ కమిటీ పిలుపు మేరకు రాష్ట్రవ్యాప్త సమస్యల పరిష్కారం చేయాలని కోరుతూ, మూడవ దశ ఆందోళన కార్యక్రమములో భాగంగా సమస్యలను ప్లే కార్డ్స్ ద్వారా వివరించారు. తమ న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు. సమస్యలు పరిష్కరించకపోతే సెంట్రల్ కమిటీ ఆదేశానుసారం భవిష్యత్ కార్యక్రమం సిద్ధంగా ఉన్నామని తెలియజేశారు. ఎన్ఎమ్‌యుఏ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి పిఎస్ఎన్ రావు, జోనల్ కమిటీ మెంబరు ఆర్ఆర్ఎల్ రెడ్డి, డిపో చైర్మన్ జెవి రమణ, డిపో అధ్యక్షులు సిపి రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ ఎమ్ఎమ్ రెడ్డిల ఆధ్వర్యంలో జరిగిన ఈ నిరసన కార్యక్రమంలో దాదాపు 40 మంది ఉద్యోగులు పాల్గొన్నారు.

## ప్రజా దర్బార్‌పై ప్రజల్లో నమ్మకం పెరిగింది

**- కడప ఎమ్మెల్యే మాధవి రెడ్డి శ్రీనివాసుల రెడ్డిలు**

**విశాలాంధ్ర-కడప కార్పొరేషన్:** కడప నియోజకవర్గ ప్రజల సమస్యల పరిష్కారానికై కడప ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ రెడ్డెప్పగారి మాధవి నిర్వహిస్తున్న ప్రజా దర్బార్ కార్యక్రమం గురువారం ఎమ్మెల్యే స్వగృహంలో పోలిట్ బ్యూరో సభ్యులు జిల్లా అధ్యక్షుడు రెడ్డెప్పగారి శ్రీనివాసరెడ్డితో కలిసి నిర్వహించడం జరిగింది. ప్రజా దర్బార్ ద్వారా ప్రజలు తమ సమస్యలు ఎమ్మెల్యేకి నేరుగా విన్నవించుకునే అవకాశం లభించడం, అలాగే ఎమ్మెల్యే దృష్టికి వచ్చిన సమస్యలు త్వరగా పరిష్కారం అవుతున్నాయి అని ప్రజల్లో విశ్వాసం పెరగడం ద్వారా, ఈ ప్రజా దర్బార్‌కి అధిక సంఖ్యలో ప్రజలు తమ వినుతులను తీసుకువచ్చి ఎమ్మెల్యేకి నేరుగా విన్నవించుకుంటున్నారు. ఎమ్మెల్యే కార్యాలయం ద్వారా సమస్యల తీవ్రతను బట్టి వెనువెంటనే వాటిపైన చర్యలు తీసుకొని ప్రజల సమస్యలను పరిష్కరిస్తున్నట్టు ఎమ్మెల్యే పేర్కొన్నారు.

# పండ్ల తోటల పెంపకానికి ప్రభుత్వం ప్రోత్సాహకాలు

**- రైతు సేవా కేంద్రాల్లో దరఖాస్తుకు అవకాశం**

**విశాలాంధ్ర -నందలూరు:** మండలంలోని ఎంపీడీవో కార్యాలయం నందు ఉద్యాన శాఖ, జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా 2025-26 సంవత్సరానికి కొత్తగా పండ్ల తోటల పెంపకం కోసము అర్హులైన రైతుల నుండి దరఖాస్తుల స్వీకరణ గురించి రైతు సేవ కేంద్రం సిబ్బందికి, ఫీల్డ్ అసిస్టెంట్లకు ఎంపీడీవో రాధాకృష్ణమరాజు ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రాధాకృష్ణ మాట్లాడుతూ వ్యవసాయ, ఉద్యాన, పశు వైద్య సహాయకులు, ఫీల్డ్ అసిస్టెంట్లు రైతు సేవ కేంద్రం పరిధిలో కొత్తగా మామిడి, జామ, నిమ్మ, దానిమ్మ, బత్తాయి, నేరేడు, ఉసిరి,డ్రాగన్ ఫ్రూట్, అంజూర, చింత, పనస, అవకాడో, వంటి పండ్ల తోటల పెంపకానికి రాయితీ కోసం అర్హులైన రైతులను గుర్తించి, వారి నుంచి దరఖాస్తులు స్వీకరించవలసిందిగా తెలియజేశారు. రాజంపేట ఉద్యానధికారి జి.సురేష్ బాబు మాట్లాడుతూ జాబ్ కార్డు లేని భూమి, నీటి వసతి కలిగిన రైతులు నూతనంగా పండ్ల తోటల పెంపకానికి ఉద్యాన శాఖ ద్వారా మొదటి మూడు సంవత్సరాలకు 40% రాయితీ అందుతుం దని, ఆయిల్ పామ్ పెంపకానికి ప్రభుత్వం నుంచి మొదటి నాలుగు సంవత్సరాలలో సాగు రాయుతికి హెక్టార్కు రూ.21,000 అలాగే అంతర పంటల సాగుకు ప్రతి సంవత్సరం హెక్టార్‌కి రూ.5,250/- రాయితీ అందించబడుతుందని ఈ అవకాశాన్ని రైతుల సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఏపీఓ మురళి మాట్లాడుతూ పండ్ల పెంపకంతో పాటు, పూలు పెంపకానికి, గడ్డి పెంపకానికి రాయితీ ఉంటుందని అర్హులైన రైతులు రైతు సేవ కేంద్రాల ద్వారా నమోదు చేసుకోవాల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో ఈఓఆర్డి సునీల్ కుమార్, వ్యవసాయ, ఉద్యాన, పశువైద్య సహాయకులు, క్షేత్ర సహాయకులు, సువన్ ఆగ్రో ఇండస్ట్రీస్ మేనేజర్ కొండారెడ్డి పాల్గొన్నారు.

## జిల్లా కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీగా సయ్యద్ గౌస్ పీర్ నియామకం

**విశాలాంధ్ర-కడప కార్పొరేషన్:** ఏపీ పిసిసి అధ్యక్షురాలు వైయస్ షర్మిల రెడ్డి ఆదేశాల ప్రకారం కడప జిల్లా కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీగా సయ్యద్ గౌస్ పీర్ ను అధిష్టానం నియమించింది. నగరంలోని స్థానిక కాంగ్రెస్ కార్యాలయంలో జిల్లా అధ్యక్షురాలు విజయ జ్యోతి ఆధ్వర్యంలో సయ్యద్ గౌస్ పీర్ కు నియమాక పత్రాన్ని అందించి అభినందనలు తెలియజేశారు ఈ సందర్భంగా జిల్లా జనరల్ సెక్రెటరీగా సయ్యద్ గౌస్ పీర్ నియమితులైనందుకు జిల్లా అధ్యక్షురాలు విజయ జ్యోతికి సయ్యద్ గౌస్ పీర్ పుష్పగుచ్చం అందించి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా నూతనంగా కాంగ్రెస్ జిల్లా జనరల్ సెక్రెటరీగా బాధ్యతను స్వీకరించిన ఆయన మాట్లాడుతూ నాకు జనరల్ సెక్రెటరీగా నియమించినందుకు ఈ మహోన్నత అవకాశం కల్పించినందుకు పార్టీకి సేవ చేసినందుకు ఏపీ పిసిసి అధ్యక్షురాలు వైఎస్ షర్మిల రెడ్డికి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు విజయ జ్యోతికి మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలియజేశామన్నారు. అలాగే ఈ జనరల్ సెక్రెటరీ పదవి నా బాధ్యతను మరింత పెంచిందని అందరినీ కలుపుకొని పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానని పార్టీ బలోపేతానికి అహర్నిశలు కలిసి పని చేస్తానని కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవం తేవడమే లక్ష్యంగా ముందుకు వెళ్తానని దీనికి ప్రతి ఒక్కరి సహాయ సహకారాలతో ముందుకు వెళ్తానని పేర్కొన్నారు.

## ముగిసిన రీజనల్ స్థాయి బ్యాడ్మింటిన్ పోటీలు

**విశాలాంధ్ర-కడప రూరల్:** పిఎం శ్రీ కేంద్రీయ విద్యాలయ, కడప వారి ఆద్వర్యంలో రెండు రోజుల పాటు హైదరాబాద్ రీజినల్ సాయి బ్యాడ్మింటిన్-2025 పోటీలు వైభవంగా ముగిసాయి. ఈ ప్రతిష్టాత్మక క్రీడా పోటీలకు హైదరాబాద్ రీజియన్ పరిధిలోని 29 కేంద్రీయ విద్యాలయాల నుంచి అండర్ 14, 17, 19 విభాగాల్లోని బాల, బాలికలు హాజరయ్యారు. ఈ పోటీలు వైఎస్ఆర్ ఇండోర్ నందు 16-04-25 ప్రారంభించబడినవి. ఈ సందర్భంగా పిఎం శ్రీ కేంద్రీయ విద్యాలయం ప్రిన్సిపాల్ మునీష్ మీనా ప్రసంగిస్తూ దాదాపు రెండు తెలుగు రాష్ట్రాల నుంచి 29 స్కూల్స్‌కి చెందిన 116 మంది విద్యార్థులు ఈ క్రీడా పోటీల్లో పాల్గొన్నారన్నారు. విద్యార్థుల్లో క్రీడా స్ఫూర్తిని అభివృద్ధి చేసుకోవాలని ఆయన సూచించారు. ఆరోగ్యకరమైన పోటీతో విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆయన ఆకాంక్షించారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని విద్యార్థులు తమ ప్రతిభను వెలిబుచ్చారని, ఈ క్రీడ పోటీలు ఏపీ బ్యాడ్మింటిన్ అసోసియేషన్ చైర్మన్‌కి జిల్లాని భాషా పర్యవేక్షణలో సాగాయి. రెండు రోజుల పాటు సాగిన ఈ పోటీల్లో విద్యార్థులు క్రీడా స్ఫూర్తితో ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు. ఈ క్రీడా పోటీలు ఎంతో ఉత్సాహభరితంగా సాగాయి. విద్యార్థుల ప్రదర్శనలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచి అందరినీ ఆకట్టుకుంటున్నాయి. ఇక్కడ విజయం సాధించిన క్రీడాకారులు జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక అవుతారని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## మానసిక దృఢత్వంతో విజయాలు సాధించాలి

**విశాలాంధ్ర-రాయచోటి:** సమాజంలోని విద్యార్థులు మానసిక దృఢత్వంతో విజయాలు సాధించాలని అన్నమయ్య జిల్లా డీఈవో కె. సుబ్రమణ్యం అన్నారు. రాయచోటి కస్తూర్బా పాఠశాల నందు గురువారం కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయాల పదవ తరగతి విద్యార్థినులకు పరీక్షలు మార్కులే జీవితమా అనే అంశంపై అన్నమయ్య జిల్లా అసిస్టెంట్ జిసిడిఓ అధ్యక్షతన నిర్వహించడం జరిగినది. ముఖ్యఅతిథిగా ఆయన మాట్లాడుతూ పరీక్షలు మార్కులే జీవితం కాదనీ వైఫల్యాలు పాఠాలు గుణ పాఠాలు నేర్పిస్తాయని వాటితో ఇంకా ప్రేరణ పొంది పట్టుదల వదలకుండా మానసిక దృఢత్వంతో మనోబలంతో విజయాలు సాధించాలని అన్నారు. ఐఆర్‌టి కోఆర్డినేటర్ జనార్దన్ విద్యార్థులకు ఎంతో భవిష్యత్తు ఉందని ఎన్నో రంగాలలో ముందుకు రాణించవచ్చని పదవ తరగతి అనేది తొలిమెట్టని అన్నారు. ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కొని ఎన్నో వైఫల్యాలకు నిరాశ పడకుండా తప్పొప్పులను బేరీజు వేసుకొని జీవితాలను చేరుకున్నారని అన్నారు. ఈ సమావేశంలో కెరీర్ గైడెన్స్, మెంటల్ హెల్త్ కౌన్సిలర్ సుష్మిత, చైల్డ్ ప్రొటెక్షన్ కౌన్సిలర్ షకీలా, బాబా ఫక్రుద్దీన్ కేజీబీవీ ప్రిన్సిపళ్ళు తల్లిదండ్రులు విద్యార్థులు పాల్గొన్నారు.

## భూమన కరుణాకర్ రెడ్డి చరిత్ర ప్రజలందరికీ తెలుసు

**- టిడిపి రాజంపేట పార్లమెంట్ అధికార ప్రతినిధి ఆర్.జె.వెంకటేష్ హెచ్చరిక**

**విశాలాంధ్ర-మదనపల్లె:** పదిరోజుల క్రితం తిరుపతి మాజీ శాసనసభ్యులు భూమన కరుణాకర్ రెడ్డి ఎస్.వి గోశాల నందు ఆవులు మృతి చెందాయని ఆరోపణలు చేసిన నేపథ్యంలో గురువారం ఉమ్మడి చిత్తూరు జిల్లాల కూటమి ఎమ్మెల్యేలు ఎస్.వి.గోశాలను సందర్శించి కరుణాకర్ రెడ్డి చేసిన ఆరోపణలు పూర్తిగా అవాస్తవాన్ని తేల్చేశారని తెలుగుదేశం పార్టీ రాజంపేట పార్లమెంట్ అధికార ప్రతినిధి ఆర్. జె.వెంకటేష్ పేర్కొన్నారు.నిమ్మనపల్లి సర్కిల్ నందు గల టిడిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ స్వయాన కూటమి ఎమ్మెల్యేలు భూమన కరుణాకర్ రెడ్డిని గోశాలకు రమ్మని సవాలు విసరగా వైసీపీ తిరుపతి ఎంపీ గురుమూర్తి స్వేచ్ఛగా అక్కడికి వచ్చారని, కరుణాకర్ రెడ్డి పలాయనం చిత్తగించారన్నారు. దీంతో కరుణాకర్ రెడ్డి ఆడిన నాటకం బట్టబయలైందన్నారు. ఆయన వ్యవహార శైలి మొదటినుంచి వివాదాస్పదమేన్నారు. ఉమ్మడి చిత్తూరు జిల్లాల ఆర్.ఎస్.యు అధ్యక్షులుగా ఉన్నప్పుడు నరసింహ స్వామి విగ్రహాన్ని బండరాయితో పోల్చడం, చెప్పులతో కొడితే ఏమవుతుందని వ్యాఖ్యలు చేయడం ఆయన తీరుకు నిదర్శన మన్నారు.అనంతర కాలంలో తొండ ముదిరి ఊసరవెల్లి అయిన చందంగా రాజకీయాల్లో మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ వై.యస్.రాజశేఖర్ రెడ్డికి దగ్గరై కోట్లకు పడగలెత్తారన్నారు. టిటిడి చైర్మనుగా ఉన్నప్పుడు అంతులేని అవినీతికి పాల్పడ్డారని విమర్శించారు. తుని రైలు ప్రమాదం ఘటనలో ఆయన ప్రమేయం ఉన్నట్లు ఆరోపణలు వచ్చాయన్నారు. ఇప్పటికైనా కరుణాకర్ రెడ్డి వాస్తవాలు గ్రహించాలని, హిందువులకు క్షమాపణ చెప్పాలని, మరోసారి టిటిడి పవిత్రతకు దెబ్బతీసే విధంగా వ్యాఖ్యలు చేస్తే పరిణామాలు తీవ్రంగా ఉంటాయని హెచ్చరించారు. టిడిపి నాయకుడు రాజన్న పాల్గొన్నారు.

# పరీక్షలు, మార్కులే జీవితమా?

**- విద్యార్థినులు ఆత్మవిశ్వాసంతో ముందుకు వెళ్లాలి**

**విశాలాంధ్ర-మదనపల్లె:** పరీక్షలు, మార్కులే జీవితమా? విద్యార్థినులు ఆత్మవిశ్వాసంతో ముందుకు వెళ్లాలని వక్తలు అన్నారు. గురువారం స్థానిక జడ్పీ ఉన్నత పాఠశాలలో మదనపల్లి డివిజన్లోని కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయ విద్యార్థినులు, వారి తల్లిదండ్రులకు సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో అన్నమయ్య జిల్లా జిసిడిఓ మధుమతి అధ్యక్షతన జరిగిన సమావేశంలో పరీక్షలు,మార్కులే జీవితమా? అనే అంశం పై కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా మానసిక వైద్య నిపుణులు డాక్టర్ రాధిక మాట్లాడుతూ సచిన్ టెండూల్కర్ పదవ తరగతి ఫెయిలైనప్పటికీ ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన క్రికెటర్ అయ్యారని, థామస్ ఆల్వా ఎడిషన్ పరిశోధనలు చేసినప్పుడు అనేకసార్లు విఫలమైనప్పటికీ పట్టువదలకుండా, ఆత్మబలంతో విజయం సాధించారని అన్నారు. ఇటీవలి కాలంలో పరీక్షలలో మార్కులు తక్కువ వచ్చాయని, ఉత్తీర్ణత సాధించలేదన్న వివిధ కారణాలతో కొంతమంది విద్యార్థులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అది చాలా తప్పు అని అన్నారు. పరీక్షలలో ఉత్తీర్ణత సాధించలేకపోవడం లేదా తక్కువ మార్కులు వచ్చినా మరింత ఆత్మవిశ్వాసంతో చదివితే ఉత్తమ ఫలితాలు సాధ్యమవుతాయన్నారు. పదో తరగతి పరీక్షా ఫలితాలే విద్యార్థుల అంతిమ లక్ష్యం కారాదని, విద్యార్థినులు ఆత్మవిశ్వాసంతో ముందుకెళితే ఉత్తమ ఫలితాలు సాధ్యమవుతాయని ప్రముఖ మోటివేషనల్ స్పీకర్, పోలీస్ అధికారి రామమూర్తి అన్నారు. ప్రభుత్వం బాలికాభివృద్ధి కోసం పాఠశాలలు, కళాశాలలు అందుబాటులోకి తీసుకురావడం జరిగిందని, అలాగే వారి సర్వతో ముఖాభివృద్ధి కోసం అనేక కార్యక్రమాలను రూపొందిస్తుందన్నారు. వీటన్నింటిని సద్వినియోగం చేసుకొని కేజీబీవీ విద్యార్థినులు ముందుకు వెళ్లాలన్నారు. త్వరలోనే పదో తరగతి పరీక్షా ఫలితాలు వెల్లడి కానున్నాయని,వాటి ఫలితాలు ఎలా ఉన్నా విద్యార్థులు అధైర్య పడకుండా ముందుకెళ్లాలన్నారు. డాక్టర్ గౌతమి సైకియాట్రిక్ సోషల్ వర్కర్ మాట్లాడుతూ ఒకవేళ పరీక్షలలో తప్పినా, మార్కులు తక్కువ వచ్చినా అధైర్య పడకూడదన్నారు. చరిత్రలో చూస్తే అనేకమంది ఉన్నత స్థానాలను అధిరోహించిన వారు కూడా తమ జీవితంలో అనేక ఆటుపోట్లు చవిచూసి, వాటిని అధిగమించి ఉన్నత స్థానాలకు చేరుకున్నారన్నారు. వారిని స్ఫూర్తిగా తీసుకొని విద్యార్థులు అందరూ ఉన్నతమైన లక్ష్యాలను చేరుకోవాలని అన్నారు. పదో తరగతి, ఇంటర్మీడియట్ లలో ఉత్తీర్ణత సాధించని వారికోసం ప్రభుత్వం మళ్లీ తరగతులను నిర్వహిస్తోందన్నారు. ఫోర్డ్ సంస్థ సభ్యులు సుభాషిని గారు ప్రణాళికబద్ధంగా చదివితే వైఫల్యాలు రావని ఫలితాలు ఎలా ఉన్నా మనోబలంతో ముందుకెళ్లాలని అన్నారు. కార్యక్రమంలో సమగ్ర శిక్ష పూర్వ సెక్టోరల్ ఆఫీసర్ పఠాన్ మహమ్మద్ ఖాన్, డివిజన్ పరిధిలోని కేజీ బీవీ ప్రిన్సిపాల్‌లు విద్యార్థులు పాల్గొన్నారు.

# మిట్‌లో జాతీయ స్థాయి సాంకేతిక సింపోజియం

**విశాలాంధ్ర-మదనపల్లె:** అంగళ్ళు సమీపంలో గల మదనపల్లె ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, సైన్స్‌లో డిపార్ట్మెంట్ ఆఫ్ సివిల్ ఇంజనీరింగ్ విభాగము వారు అమెరికన్ సొసైటీ సివిల్ ఇంజనీర్స్ మిట్స్ స్టూడెంట్స్ చాప్టర్ వారి ఆధ్వర్యంలో జాతీయ స్థాయి సాంకేతిక సింపోజియం "సీటా - 2025" ను ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రూపేష్ కుమార్, మున్సిపల్ ఇంజనీర్, మదనపల్లె పాల్గొన్నారు. కార్యక్రమం లో ఆయన మాట్లాడుతూ సాంకేతిక పరిజ్ఞాన రంగంలో సివిల్ ఇంజనీరింగ్ యొక్క పాత్ర ఎనలేనిదని, మౌలిక సదుపాయాల అభివృద్ధికి, శాస్త్రీయంగా రూపకల్పన చేయబడిన నిర్మాణాలు, వంతెనలు, రహదారులు, నీటి పారుదల వ్యవస్థలు, పట్టణ ప్రణాళిక %-% ఇవన్నీ సివిల్ ఇంజనీరింగ్ రంగానికి చెందినవన్నారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకొని సివిల్ ఇంజనీర్లు భవిష్యత్తు అవసరాలను తీర్చగల మౌలిక నిర్మాణాలను రూపొందిస్తున్నారు అని, డిజిటల్ టెక్నాలజీ, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, బిల్డింగ్ ఇన్ఫర్మేషన్ మోడలింగ్ (%దీ×వీ%) వంటి నూతన సాంకేతికతలు సివిల్ ఇంజనీరింగ్ రంగాన్ని మరింత సమర్థవంతంగా మార్చాయన్నారు, నగరాల పునర్నిర్మాణం, పర్యావరణ పరిరక్షణ, సురక్షితమైన గృహ నిర్మాణం వంటి అవసరాలకి సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన పరిష్కారాలను అందించడంలో సివిల్ ఇంజనీర్లు కీలక పాత్ర పోషిస్తున్నారు అని అన్నారు. కళాశాల పి.జి వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ కల్పనా మాట్లాడుతూ ఈ జాతీయ స్థాయి సాంకేతిక సింపోజియంకు దేశ నలుమూలల నుంచి సుమారు 150 మంది విద్యార్థులు టెక్నికల్ పేపర్ ప్రెజెంటేషన్, ప్రాజెక్ట్ ఎక్సపో, ఆటో క్యాడ్ డ్రాయింగ్ మరియు వెబ్ డిజైనింగ్ ఈవెంట్ లలో పాల్గొనడానికి వచ్చారని అని అన్నారు. విభాగాధిపతి డాక్టర్ దీపాంకర్ రాయ్ మాట్లాడుతూ ఈ కార్యక్రమం ని నిర్వహించడానికి ప్రోత్సహించిన కళాశాల కరెస్పాండెంట్ డాక్టర్ యెన్. విజయ భాస్కర్ చౌదరికి, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కీర్తినాదెళ్లకు కృతతలు తెలియజేసారు.

## పారదర్శకంగా భూముల రీసర్వే

- తాహసీల్దార్ భాగ్యలత

విశాలాంధ్ర-గాలివీడు: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూముల రీసర్వేను పారదర్శకంగా నిర్వహించేందుకు అధికార యంత్రాంగం చర్యలు చేపట్టిందని తాసీల్దార్ భాగ్యలత పేర్కొన్నారు. గురువారం మండలంలోని గోపనపల్లె గ్రామంలో రీసర్వేపై అవగాహన కల్పిస్తూ రైతులతో గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రీసర్వేలో భాగంగా ఎంపిక చేసిన గ్రామాల్లో కొత్తగా భూసర్వే చేసి హద్దులు నిర్ధారించనున్నట్లు తెలిపారు. మారిన ప్రామాణిక కార్యాచరణ విధానం ప్రకారం గ్రామాల్లో భూ వివాదాల పరిష్కారంతో పాటు రికార్డులను నవీకరించడమే ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశమన్నారు. సర్వేబృందం ఒక్కో భాగాన్ని విభజించుకుని షెడ్యూల్ను తయారు చేసుకుని పారదర్శకంగా రీసర్వే జరిపించడం జరుగుతుందన్నారు.

## హెపటైటిస్ బిపై అవగాహన

విశాలాంధ్ర-సంబేపల్లె: సంబేపల్లె ఆదర్శ పాఠశాలలో విద్యార్థులకు హెపటైటిస్ బిపై పీహెచ్సీ సిబ్బంది గురువారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. హెపటైటిస్ లోని రకాలు, నివారణోపాయాలను ప్రిన్సిపాల్ దిలీప్కుమార్ పీహెచ్సీ సిబ్బంది వివరించారు. హెపటైటిస్లో ఏబిసిడిఇ అనే రకాలు ఉంటాయని అన్నారు. శరీరం త్వరగా అలసిపోవడం, కడుపు నొప్పిగా ఉండటం, ఆకలిగా లేకపోవడం, వికారం, వాంతులు అవ్వడం, చర్మంరంగు మారడం, శుభ్రమైన ఆహారం, నీరు తీసుకోవడం, ఇతరులు వాడిన సూదులు, బ్లేడ్లు, పచ్చబొట్టు వేయించుకోకపోవడం వలన హెపటైటిస్ నుండి రక్షణ పొందవచ్చు అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల లో ఉచిత పరీక్షలు నిర్వహిస్తారని, అందరూ పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. హెపటైటిస్ బి వ్యాధి సోకిన వారికి ప్రభుత్వం వ్యాక్సిన్ ఉచితంగా అందిస్తుందని, ఈ వ్యాధి ట్యాబ్లెట్స్ ద్వారా పూర్తిగా నయమవుతుంది అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎంలు ఖాజాబీ, వరలక్ష్మి, ఆశావర్కర్లు కే.లక్ష్మీదేవి, టి.లక్ష్మీదేవి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## చలివేంద్రం ఏర్పాటు

విశాలాంధ్ర-యర్రగుంట్ల: స్థానిక నాలుగు రోడ్ల కూడలిలో రాయలసీమ గ్రామీణ ప్రగతి బ్యాంకు (ఏపీజీబీ) ఆధ్వర్యంలో గురువారం చలివేంద్రం ఏర్పాటైంది. దీనిని మున్సిపల్ కమీషనర్ శేషఫణి, బ్యాంకు ఆర్ఎం శ్రీనివాసప్రసాద్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కమీషనర్ శేషఫణి బ్యాంకు ప్రతినిధులను అభినందిస్తూ ఇలాంటి ప్రజోపయోగ కార్యక్రమాలలో బ్యాంకు ప్రతినిధులు భాగస్వాములు కావడం హర్షనీయమన్నారు. కార్యక్రమంలో స్థానిక బ్యాంకు మేనేజర్ చేతన్తో పాటు మెప్మా సిబ్బంది పాల్గొన్నారు.

# అప్కాస్ ఉద్యోగులను ఆదుకోవాలని ఎమ్మెల్యేకు ఏఐటీయూసీ విజ్ఞప్తి

విశాలాంధ్ర-కడప రూరల్: రాష్ట్రవ్యాప్తంగా వివిధ ప్రభుత్వ సంస్థలో పనిచేస్తున్న ఆప్కాస్లోని కార్మికులు, మున్సిపల్ కార్మికులకు గత సమ్మె కాలపు ఒప్పందాలకు జీవోలు రిటైర్మెంట్ వయసు 62 కు పెంపు గ్రాట్యుటీ చెల్లింపుకు,పెన్షన్ మంజూరు తదితర సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని గురువారం కడప శాసనసభ్యురాలు, ప్రభుత్వ విప్ క్యాంపు కార్యాలయంలో ప్రజా దర్బార్ యందు మాధవి రెడ్డి గారికి ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఏఐటియుసి గౌరవ అధ్యక్షులు కేసీ. బాదుల్లా,నగర అధ్యక్షులు వీరమల్లి నర్సింహులు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు వివరిస్తూ గత జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ప్రభుత్వ ఉద్యోగులకు పదవీ విరమణ వయస్సు 58 సంవత్సరాల నుంచి 60 సంవత్సరాలకు 60 సంవత్సరాల నుంచి 62 సంవత్సరాల కు పెంచుతూ నిర్ణయం తీసుకుంది అదే సందర్భంలో వివిధ ప్రభుత్వ సంస్థలలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ ఎన్ఎంఆర్ ఆప్కాస్ లో ఉన్న సిబ్బంది పదవీ విరమణ 58 నుంచి 60 కి పెంచి వీరందరూ ప్రభుత్వ ఉద్యోగులు కాదు గనుక వీరికి రిటైర్మెంట్ వయసు 62 పెంచకుండా జీవో నెంబర్ 15 విడుదల చేసి నిర్లక్ష్యం చేసిందని గుర్తు చేశారు. కడప నగరపాలక సంస్థలు సుమారు 30మంది కార్మికులు 15,20 సంవత్సరాల తరబడి పని చేస్తున్న గ్రాట్యుటీ, పెన్షన్ వర్తించవు అంటూ సిడిఎంఎ జారీ చేసిన సర్కులర్ ఉపసంహరించేటట్లు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని మనవి చేశారు. గత ప్రభుత్వ హయాంలో మున్సిపల్ కార్మికులు రాష్ట్రవ్యాప్తంగా 17 రోజుల సమ్మెకాలపు సందర్భంగా ప్రభుత్వానికి కార్మికులకు మధ్య ఒప్పందాలైన ఇంజనీరింగ్ కార్మికులకు జీతాలు పెంపు, రిటైర్మెంట్ బెనిఫిట్స్ 10 సంవత్సరాలకు 75 వేల రూపాయలు, ఆ పైబడి ఏడాదికి 2,000 అదనంగా చెల్లింపు, దాన సంస్కారాలకు 15000/- రూ నుండి 20 వేలకు పెంపు, ఎక్స్గ్రేషియో 5 లక్షల నుండి ఏడు లక్షలు రూపాయలకు పెంపు, సంక్షేమ పథకాలు, స్కూలు స్వీపర్లకు జీతాలు పెంపు పర్మినెంట్ కార్మికులకు సరెండర్ లీవులు, డిఏ బకాయిలు, తదితర రాతపూర్వక ఒప్పందానికి జీవోలు జారీ చేయాలని డిఎంఎ నుండి కోరింది.వీటికి సంబంధించి గత ప్రభుత్వ హయాంలోని 2024 జనవరి 1వ తేదీ మున్సిపల్ డిపార్ట్మెంట్ నుండి ఫైనాన్స్ డిపార్ట్మెంట్కు సిఫార్సులు పంపించారు. కానీ, నేటికీ జీఓలు జారీచేయలేదని గత 14నెలల కాలంలో 60ఏళ్ళు నిండిన వారికి రిటైర్మెంట్ బెనిఫిట్స్ పెన్షన్ ఇవ్వకుండానే పెద్ద సంఖ్యలో రాష్ట్రవ్యాప్తంగా కార్మికులను రిటైర్మెంట్ చేశారు. వారి పిల్లలకు ఉద్యోగాలు ఇవ్వదంలేదని దీనితో ఆ కార్మికుల కుటుంబాలు పస్తులతో బ్రతుకుతున్నాయని ఆదుకోవాలని విజ్ఞప్తి. ఈ కార్యక్రమంలో ఏపీ మున్సిపల్ వర్కర్ సీనియర్ నగర ఉపాధ్యక్షులు కంపాటి జాన్, మేళంగి రాజశేఖర్, కోశాధికారి వెంకటాద్రి పారిశుద్ధ కార్మికులు పాల్గొన్నారు.

## తలసేమియా వ్యాధిగ్రస్తుడు చరణ్కు రిలీఫ్ఫండ్ మంజూరు

విశాలాంధ్ర-మదనపల్లె: రాజంపేట పార్లమెంటు సభ్యులు మిథున్ రెడ్డి సహకారంతో మదనపల్లె పట్టణం నీరుగట్టువారిపల్లికి చెందిన తలసేమియా వ్యాధిగ్రస్తుడు చరణ్ కు ప్రధాన మంత్రి జాతీయ సహాయ నిధి కింద రూ. 3 లక్షల రూపాయలు మంజూరు చేయబడిందని మదనపల్లె వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త నిస్సార్ అహమ్మద్ వెల్లడించారు. గురువారం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో చరణ్ తాత, నానమ్మలకు రూ.మూడు లక్షల రూపాయలు మంజూరైనట్లు ప్రధానమంత్రి కార్యాలయం నుంచి వచ్చిన పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా నిస్సార్ అహమ్మద్ మాట్లాడుతూ రాజంపేట పార్లమెంటు సభ్యులు మిథున్రెడ్డి సహకారంతో రూ.3లక్షల రూపాయలు మంజూరు కావడం జరిగిందన్నారు. మిథున్ రెడ్డి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని తెలిపారు. మదనపల్లె టౌన్ నీరుగట్టువారిపల్లిలో నివాసం వుండే గీతాంజలి, హరిబాబు దంపతుల కుమారుడు చరణ్ తలసేమియా వ్యాధితో బాధపడుతున్నారు. బెంగుళూరులోని భగవాన్ మహవీర్ జైన్ హాస్పిటల్లో చరణ్ కు చికిత్స అందిస్తున్నారు. చరణ్ చికిత్స కోసం రూ.14 లక్షల రూపాయలు ఖర్చు అవుతుందని హాస్పిటల్ వారు తెలియజేశారు. పేద కుటుంబానికి చెందిన చరణ్ తల్లిదండ్రులకు చికిత్స చేయించే స్తోమత లేకపోవడంతో దాతల సాయం అర్థించారు. రాజంపేట పార్లమెంటు సభ్యుడు మిథున్రెడ్డి దృష్టికి తీసుకుని పోవడంతో ఆయన స్పందించి ప్రధానమంత్రి నేషనల్ రిలీఫ్ ఫండ్ కింద రూ.3 లక్షలు మంజూరు చేయించారు. ఈ మొత్తం చరణ్ చికిత్స పొందుతున్న బెంగుళూరులోని భగవాన్ మహవీర్ జైన్ హాస్పిటల్ కు ప్రధానమంత్రి కార్యాలయం నుంచి నిధులు జమ చేశారు. చరణ్ వైద్యానికి సంబంధించి మరింత సాయం చేయడానికి రాజంపేట పార్లమెంటు సభ్యులు మిథున్ రెడ్డి హామీ ఇవ్వడం జరిగిందని నిస్సార్ అహమ్మద్ తెలిపారు. ఈ మొత్తం మంజూరు పట్ల మిథున్ రెడ్డి కి చరణ్ కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమావేశంలో వైయస్సార్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు..

# పెన్షన్ సవరణ బిల్లును ఉపసంహరించుకోవాలి

- ఎన్జీయు రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి పి.రమణారెడ్డి

విశాలాంధ్ర-పోరుమామిళ్ల రూరల్: కేంద్ర ప్రభుత్వం ఆర్థిక బిల్లులో భాగంగా లోక్ సభలో ప్రవేశపెట్టి పాస్ చేయించుకున్న పెన్షన్ సవరణబిల్లుతో కేంద్రప్రభుత్వ ఉద్యోగులకు పెనుప్రమాదం తప్పదని ఎన్జీయు రాష్ట్ర అదనపు ప్రధానకార్యదర్శి పి.రమణారెడ్డి తెలిపారు. గురువారం పోరుమామిళ్లలోని ఎన్జీయు భవన్ నందు రీజనల్ కన్వీనర్ వి.వి.క్రిష్ణారెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ముఖ్య నాయకుల సమావేశంలో రమణారెడ్డి మాట్లాడుతూ ఉద్యోగుల భవిష్యత్తును నదిరోద్దుపాలు చేసే సిపియస్ ను రద్దు చేసి, ఓపియస్ ను అమలు చేయమని ఉద్యోగులు గత పదిహేనేళ్లుగా నెత్తీనోరు కొట్టుకుంటుంటే, ఇప్పుడు అది చాలదన్నట్లుగా పెన్షన్ దారుల నోట్లో మట్టికొట్టే విధంగా పెన్షన్ సవరణ బిల్లును అమలులోనికి తెచ్చే ప్రయత్నాలు చేయడం అన్యాయమన్నారు. ఇదే అమలైతే కేంద్రప్రభుత్వ పెన్షన్ దారులందరికి పీఆర్సీలు వర్తించక, పదవీవిరమణ చెందే రోజున ఎంత పెన్షన్ అయితే తీసుకుంటున్నారో, జీవితాంతం అదే పెన్షన్తో బతుకు వెళ్లదీయాల్సిన దీనావస్థలోకి వెళ్లక తప్పదన్నారు. ఈ సవరణ బిల్లు రాజ్యసభకు వెళ్లనుందని, అక్కడ కూడా పాసయితే అది చట్టం అయి 50 లక్షల మంది కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు, 65లక్షల మంది పెన్షనర్లకు ఉరితాడు అవడమే గాక, కోట్లాది మంది రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లు, భీమా, బ్యాంకు తదితర అన్నిరంగాల ఉద్యోగులకు, పెన్షనర్లకు కూడా ఉరితాడు అవుతుందన్నారు. గత 70 ఏళ్ల పాటు ఉద్యోగులు, పెన్షనర్లు పోరాడి సాధించుకున్న, సుప్రీంకోర్టు రాజ్యాంగ ధర్మాసనాలు అనేక సందర్భాల్లో ఇచ్చిన తీర్పులను, హక్కులను ఒకే ఒక్క గెద్దెబ్బతో బూడిదలో కలిపేస్తుందన్నారు. అందుకే యావత్ భారత దేశంలోని ఉద్యోగులు, పెన్షనర్లు, కార్మికులు, సహృదయ ప్రజానీకం పెన్షన్ సవరణ బిల్లుపై ఉద్యమాలకు సిద్ధం కావాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్.సంగమేశ్వరరెడ్డి, రాష్ట్రకమిటీ కన్వీనర్లు జి.శివారెడ్డి, యు.సుబ్రమణ్యం, రాష్ట్ర కౌన్సిలర్ ఓ.చంద్రహాసరెడ్డి, సీనియర్ నాయకులు బాలరాజు, చంద్రశేఖర్, సుబ్బారెడ్డి, కస్తూరి శ్రీనివాసులు, జిల్లా కార్యవర్గసభ్యులు పుల్లారెడ్డి, రాజశేఖర్, శ్రీనివాసులు, వేంపల్లె రీజనల్ కన్వీనర్ ప్రతాప్ రెడ్డి, రీజనల్ కోకన్వీనర్ రమణ, మండల బాధ్యులు పుల్లయ్య, వెంకటసుబ్బయ్య పాల్గొన్నారు.

## ఎన్యుమరేటర్సకు శిక్షణ

విశాలాంధ్ర-యర్రగుంట్ల: స్థానిక రెవెన్యూ కార్యాలయంలో గురువారం 7వ చిన్నతరహా నీటి వనరుల గణన, 2వ వాటర్ బాడీస్ గణనపై ఎన్యుమరేటర్స్కు శిక్షణ కార్యక్రమం జరిగింది. మండల తాహసీల్దార్ శోభన్బాబు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సహాయ గణాంక అధికారి కె.చంద్ర ఓబుల్రెడ్డిపై వాటిపై ఎన్యుమరేటర్స్కు క్షుణ్ణంగా వివరించారు.

## 80శాతం సబ్సిడీతో డ్రోన్లు

విశాలాంధ్ర-రాయచోటి: రాష్ట్ర ప్రభుత్వం రైతు సంఘాలకు 80శాతం సబ్సిడీపై డ్రోన్లను అందిస్తుందని జిల్లా వ్యవసాయ అధికారి బి.చంద్రనాయక్ తెలిపారు. రైతులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. డ్రోన్లు ఉపయోగించడం వల్ల పురుగు మందుల పిచికారి ఖర్చు తగ్గుతుంది. అన్నమయ్య జిల్లాకు 34డ్రోన్లు మంజూరయ్యాయి. రైతు సంఘాలు తమ గ్రూపు ఖాతాలో 50శాతం జమ చేయాలి, బ్యాంకులు 50శాతం రుణం జారీ చేస్తాయి. డ్రోన్ గ్రౌండింగ్ తర్వాత ప్రభుత్వం రైతు గ్రూప్ ఖాతాకు 80శాతం సబ్సిడీని విడుదల చేస్తుంది. రైతు సంఘాలకు రుణాలు మంజూరు చేయడానికి యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సిద్ధంగా ఉంది అని తెలిపారు. డ్రోగో డ్రోన్స్, విహంగా డ్రోన్ల కంపెనీ ప్రతినిధులు తమ డ్రోన్ల ప్రత్యేకతలను వివరించారు. కార్యక్రమంలో ఎల్ డి ఎం ఆంజనేయులు, యూనియన్ బ్యాంక్ మేనేజర్ పి.ప్రసాద్ పాల్గొన్నారు.

## ఆక్రమణలో ప్రభుత్వ స్థలం

విశాలాంధ్ర-యర్రగుంట్ల: స్థానిక పురపాలిక పరిధి వేంపల్లె రోడ్డులోని హరిజనవాడలో 5సెంట్లు ప్రభుత్వ స్థలం ఉంది. అయితే కాలక్రమంలో 2సెంట్ల మేర ఆక్రమణలకు గురైనట్లు స్థానికులు గుర్తుచేస్తున్నారు. దశాబ్దాల క్రితం ఈ స్థలంలో మహిళల మరుగు దొడ్డి ఉండేది. కాలక్రమంలో దానిని తొలగించ డంతో ఇక్కడి ఖాళీ ప్రదేశం ఆక్రమణలకు గురైందని పలువురు ఆరోపి స్తున్నారు. ఇక్కడి స్థలాన్ని ఆక్రమణల చెర నుండి రక్షించడం తోపాటు కొలతలు వేసి హద్దులు ఏర్పాటు చేయాల్సి ఉంది. ఈ స్థలంలో షాపింగ్ కాంప్లెక్స్ లేదా ఇత రత్రా ప్రభుత్వ అవస రాలకు సద్వినియోగం చేస్తే ప్రయోజనం ఉంటుందని పలు వురు అభిప్రాయపడుతున్నారు.

**స్థలాన్ని సద్వినియోగం చేస్తాం: కమిషనర్**

ప్రధాన రహదారి పక్కనే ఉన్నఈ విలువైన స్థలాన్ని సద్వినియోగం చేసుకొ నేందుకు వీలు గా చర్యలకు ఉపక్రమిస్తామని కమిషనర్ శేషఫణి స్పష్టం చేశారు. వెంటనే క్షేత్రస్థాయి పరిశీలన చేసి స్థలాన్ని గుర్తించి హద్దులు ఏర్పాటు చేయడం జరుగుతుందని వివరించారు.

## వికలాంగురాలిపై లైంగిక దాడికి యత్నం

విశాలాంధ్ర-గాలివీడు: అభం శుభం తెలియని వికలాంగురాలు యశోద(35)పై రేపన వెంకటరమణ అనే వ్యక్తి లైంగిక దాడికి పాల్పడ్డాడంటూ గురువారం కుటుంబ సభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. గ్రామస్థుల కథనం మేరకు మండలంలోని కమలామర్రి గ్రామం పెద్దపల్లిలో నివాసముంటున్న బాధితురాలు యశోద పుట్టుకతో వికలాంగురాలు. అదే గ్రామానికి చెందిన రేపన అంజనేయులు కుమారుడు వెంకటరమణ మద్యానికి బానిసై భార్యతో గొడవ పడి గత కొంతకాలంగా ఆమెకు దూరంగా ఉంటున్నాడు. ఇదే క్రమంలో కామమంతో కళ్ళు మూసుకుపోయిన వెంకటరమణ బుధవారం మధ్యాహ్నం ఒంటరిగా ఇంటివద్ద ఉన్న యశోదపై కన్నేశాడు. వెంటనే తన కోరిక తీర్చుకోవాలన్న దుర్బుద్ధితో ఆ వికలాంగురాలిని నిర్దాక్షిణ్యంగా ఇంటిలోకి లాక్కెళ్లి మృగంలా ప్రవర్తిస్తూ ఆ అమయకురాలిపై లైంగిక దాడికి విశ్వప్రయత్నం చేశాడు. ఇదే క్రమంలో ఆ ఇంటిలో నుండి బిగ్గరగా అరుపులు, శబ్దాలు రావడంతో చుట్టుపక్కల నివాసముంటున్న గ్రామస్తులు సంఘటన స్థలానికి చేరుకుని వెంకటరమణ చెర నుండి బాధితురాలిని రక్షించారు.వెంటనే బాధితురాలు కుటుంబ సభ్యులు జరిగిన సంఘటనపై ఫిర్యాదు చేస్తూ పోలీసులను ఆశ్రయించారు. ఇదిలా ఉండగా నిందితుడు పరారిలో వున్నట్లుగా గ్రామస్తులు తెలిపారు.

## ఘనంగా గంగమ్మకు బోనాలు

**విశాలాంధ్ర-నందలూరు:** మండలంలోని నందలూరు గ్రామ పంచాయతీలో వెలిసిన నడివీధి గంగమ్మకు గురువారం మహిళలు భక్తిశ్రద్ధలతో బోనాలు సమర్పించారు. తెల్లవారుజాము నుంచే గంగమ్మకు ప్రత్యేక పూజలు జరిగాయి. భక్తులు అమ్మవారిని దర్శించుకుని తమ మొక్కులను తీర్చుకున్నారు. నిర్వాహకులు భక్తుల కోసం పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.

## గర్భవతులకు పోషణ పక్వాడా కార్యక్రమం

**విశాలాంధ్ర-రాయచోటి రూరల్:** ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోని రాయచోటి శ్రీనివాస కాలనీ అంగన్వాడి సెంటర్ లో పోషణ పక్వాడా కార్యక్రమాన్ని ఈనెల 8 నుండి 22 తేదీ వరకు నిర్వహిస్తున్నట్లు ఏసిడిఓ సుగుణ తెలిపారు. ఈ కార్యక్రమంలో పిల్లల తల్లులను సమావేశపరిచి గర్భం మొదలైనప్పటి నుండి రెండు సంవత్సరాల వరకు ఆరోగ్యం ఆహారం మొదలైన విషయాలలో తగు జాగ్రత్తలు తీసుకునేలా అవగాహన కల్పించారు. పిల్లలకు ప్రతినెల బరువులు చూసుకుంటూ బిడ్డ పరిస్థితులలో చూసుకునేలా చర్యలు తీసుకోవాలన్నారు. సూపర్వైజర్ జ్యోతి అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## డయేరియా పక్షోత్సవాల సమీక్ష సమావేశం

**విశాలాంధ్ర-బద్వేలు:** కేంద్ర రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో జరిగే డయేరియా పక్షోత్సవాల సందర్భంగా మునిసిపల్ కమీషనర్ నరసింహ రెడ్డి అధ్యక్షతన పురపాలక కార్యాలయం సభా భవనం నందు సమీక్షా సమావేశం జరిగినది. ఈ సందర్భంగా కమీషనర్ నరసింహారెడ్డి మాట్లాడుతూ డయేరియాను నిర్మూలించడానికి ముఖ్యంగా ద్రవాలు పుష్కలంగా తీసుకోవడం చాలా ముఖ్యం అన్నారు. నిర్జలీకరణను నివారించడానికి నీరు, రసాలు సూప్ వంటి ద్రవాలను తీసుకోవడం సహాయపడుతుంది. అలాగే, సురక్షితమైన నీరు పారిశుద్ధ్యం పాటించడం ద్వారా డయేరియా ప్రమాదాన్ని తగ్గించవచ్చున్నారు. శానిటేషన్ సెక్రెటరీలు పారిశుధ్య విషయంలో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. నీరు కలుషితం లీకేజీలు లేకుండా చూడాలని అమెనిటీస్ సెక్రెటరీలకు సూచించారు. హెల్త్ సెక్రటరీలు వార్డ్లలో తిరుగుతూ ప్రజలకు అందుబాటులో ఉండాలన్నారు. సీజనల్ వ్యాధుల పట్ల సిబ్బంది అందరూ అప్రమత్తంగా ఉండాలన్నారు. ఈ సమీక్షా సమావేశంకు కమీషనర్ గారితో పాటు సూపర్వైజర్, శానిటేషన్ సెక్రెటరీలు, అమెనిటీస్ సెక్రటరీ లు, హెల్త్‌సెక్రెటరీలు ఆశావర్కర్లు పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వానికి కార్మిక సమస్యలు పట్టవా??

- అంగన్వాడీ, భవణ నిర్మాణ కార్మికులకు ఇచ్చిన హామీలను విస్మరిస్తున్నారు
- మదనపల్లి జిల్లాగా ప్రకటించాలి
- మహిళలకు ఉచిత బస్సు పథకాన్ని అమలు చేయాలి
- కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులను పర్మినెంట్ చేయాలి
- ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ

**విశాలాంధ్ర-మదనపల్లె:** రాష్ట్రంలో నెలకొన్న కార్మిక సమస్యలు పట్టవా? ఎన్నికల సందర్భంగా భవణ నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డును పునరుద్ధరించి భోర్డులో కోటి రూపాయలు జమ చేస్తానని చెప్పిన రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి హామీ అమలు చేయాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ డిమాండ్ చేశారు . గురువారం స్థానిక ఏఐటీయూసీ కార్యాలయంలో ఏఐటీయూసీ మదనపల్లి నియోజకవర్గం మరియు పట్టణ స్థాయి నాయకుల సమావేశం ఏఐటీయూసీ మదనపల్లి పట్టణ కార్యదర్శి తిరుమల అధ్యక్షతన జరిగింది .ఈ సందర్భంగా సాంబశివ మాట్లాడుతూ గత ప్రభుత్వంలో అంగన్వాడీలు, మున్సిపల్ వర్కర్స్ చేసిన సమ్మె సందర్భంగా అంగన్వాడీల సమస్యలు మున్సిపల్ వర్కర్స్ సమస్యలు కూటమి ప్రభుత్వం వస్తే పరిష్కారం చేస్తామని ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలు అమలు చేయడంలో 10 మాసాలు కావస్తున్నా నేటికీ అమలు కాలేదని, రాష్ట్రంలో కార్మిక సమస్యలు కూటమి ప్రభుత్వానికి పట్టవా అని ఆయన ప్రశ్నించారు. అంగన్వాడీలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి కనీస వేతనం 26వేలు అమలు చేయాలని, మున్సిపల్ ఔట్ సోర్సింగ్ వర్కర్స్ ను రెగ్యులరైజ్ చేసి సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. మదనపల్లి జిల్లా ఏర్పాటు చేస్తామని అప్పటి ప్రతిపక్ష నేత ప్రస్తుతం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, తనయుడు లోకేష్ ఎన్నికల సందర్భంగా మదనపల్లి జిల్లాగా ప్రకటిస్తామని చెప్పారని తక్షణమే ప్రకటించాలని కోరారు. మహిళకు ఉచిత బస్సు పథకాన్ని తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు. మే 1న మేడే లో కార్మికులు శ్రమజీవులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని కోరుతూ మే 20న సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలని కోరారు .ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సురేష్ కుమార్, ఏఐటీయూసీ మదనపల్లి నియోజకవర్గ కార్యదర్శి ముభారక్, అధ్యక్షుడు రెడ్డప్ప, మదనపల్లి పట్టణ కార్యదర్శి తిరుమల, జిల్లా కౌన్సిల్ సభ్యులు దేవా, వాసు నాగరాజు, పృథ్వి రాజ్, శేఖర్, వీరాంజనేయులు, మస్తాన్,కరీముల్లా తదితరులు పాల్గొన్నారు.

## రత్నం ఇంగ్లీష్ మీడియం స్కూల్లో కిండర్ గార్డెన్ గ్రాడ్యుయేషన్ డే

**విశాలాంధ్ర-బద్వేలు:** బద్వేల్ పట్టణంలోని రత్నం ఇంగ్లీష్ మీడియం స్కూల్లో కిండర్ గార్డెన్ గ్రాడ్యుయేషన్ డే కరస్పాడెంట్ తలారి రత్నం ఆధ్వర్యంలో ముఖ్య అతిథులుగా పోరుమామిల్ల గవర్నమెంట్ మెడికల్ ఆఫీసర్ టి. శ్రీవిద్య, మహిళా పోలీస్ సుభాషిణి, 13వ వార్డు కౌన్సిలర్ హస్సన్ విచ్చేసి ముందుగా జ్యోతి ప్రజ్వలన కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం పిల్లలను ఉద్దేశించి మాట్లాడుతూ 'కిండర్ గారెన్ గ్రాడ్యుయేషన్ డే' అంటే పిల్లల మొదటి అధికారిక విద్య అనుభవాన్ని ముగించే రోజు అని ఇది పిల్లల జీవితాలలో చాలా ప్రత్యేకమైన క్షణం, ఈ రోజును ఆనందంగా గర్వంగా వేడుకలతో జరుపుకోవడం చాలా సంతోషంగా ఉంటుదని అన్నారు. విద్యార్థిని విద్యార్థులకు వారి విద్య ప్రయాణంలో ఒక ముఖ్యమైన మైలురాయిని సూచించే వేడుకని అన్నారు. ఈరోజున కిండర్ గార్డెన్ విద్యార్థి విద్యార్థినిలకు గ్రాడ్యుయేషన్ సర్టిఫికేట్, మెడల్‌లను అందచేస్తున్నందుకు చాలా సంతోషంగా ఉంటుదని అన్నారు. విద్యార్థులు వారి నైపుణ్యతలను ప్రదర్శించారు. ఈ వేడుకలలో విద్యార్థి విద్యార్థినీల తల్లిదండ్రులు, ఉపాధ్యాయ ఉపాధ్యాయులు విద్యార్థులకు ఓ మైలురాయి దాటించినట్టుగా సంతోషంగా ఉంటుదని అన్నారు. పిల్లల అభివృద్ధిలో ముఖ్యమైన భాగం విద్య ప్రీస్కూల్ అభివృద్ధి దశకు తగినట్లుగా ఉండటమే కాకుండా, చాలా మంది పిల్లలు ప్రదర్శన ఇవ్వడం కుటుంబ సభ్యులు వాటిని చూచి,చాలా ఆనందించారు. గ్రాడ్యుయేషన్ వేడుకలో చేర్చబడిన పాటలు, కదలికలు లేదా నృత్యాలను అభ్యసించడం ద్వారా పిల్లలు ప్రీస్కూల్ గ్రాడ్యుయేషన్‌కు సిద్ధం పడి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు..చాలా మంది వారి సృజనాత్మక సామర్థ్యాలను తెలియజేశారు. ప్రీ స్కూల్ విద్యను పూర్తి చేయడంలో వారు సాధించిన విజయానికి ఇది ఒక వేడుక. ఇది ఒక విద్యా మైలురాయి వేడుక, ఎందుకంటే ఒక పిల్లవాడు ప్రీస్కూల్ పూర్తి చేసిన తర్వాత, వారు కిండర్ గార్టెన్ దేకు హాజరు కావడం ద్వారా వారి విద్యా అభివృద్ధిలో తదుపరి దశను ప్రారంభిస్తారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ తలారి శ్రీనాధ్, హెడ్ మాస్టార్ సుబ్బయ్య, మ్యాథ్స్ టీచర్ ఆంజనేయ రాజు, ఫిజికల్ సైన్స్ టీచర్ మల్లికార్జున రావు తెలుగు పండిట్ హరి క్రిష్ణ , ఉపాధ్యాయనీలు సరోజమ్మ, కల్పన, యమ్మ, బ్యూలా, రజియా, జ్యోతి, జిలాని, ప్రసన్న, హసీనా, రాజ కుమారి, పాఠశాల ఉపాధ్యాయనీ, ఉపాధ్యాయలు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## వైవియుకు రూ.10కోట్ల ఏఎన్ఆర్ఎఫ్‌పిఏఐఆర్ ప్రాజెక్ట్

**విశాలాంధ్ర-కడప వైవీయూ:** అకడమిక్, రీసెర్చ్ ఎక్సలెన్స్ దిశగా దూసుకుపోతున్న యోగి వేమన విశ్వవిద్యాలయానికి మెగా రీసెర్చ్ ప్రాజెక్ట్ మంజూరైంది. అనుసంధాన్ నేషనల్ రీసెర్చ్ ఫౌండేషన్ పార్టనర్‌షిప్స్ ఫర్ యాక్సిలరేటెడ్ ఇన్నోవేషన్ అండ్ రీసెర్చ్ (ఏఎన్ఆర్ ఎఫ్-పి.ఎ.ఐ.ఆర్) పథకం కింద యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్‌తో కలిసి రూ.10 కోట్లు నిధులు మంజూరయ్యాయి. అత్యున్నత స్థాయి పరిశోధనా సంస్థలతో జత చేయడం ద్వారా మెంటర్‌షిప్ మోడ్‌లో పరిశోధకులు బాగా పని చేయగల సామర్థ్యాన్ని పెంచడానికి ఈ పథకం రూపొందిచారు. యోగివేమన విశ్వవిద్యాలయం 2024- నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ర్యాంకింగ్ ఫ్రేమ్ వర్క్ (ఎన్ఐఆర్ఎఫ్) ర్యాంకింగ్‌తో స్టేట్ పబ్లిక్ యూనివర్సిటీ విభాగంలో 50-100 బ్యాండ్‌లో ఉంది. ర్యాంకింగ్ మొత్తం కేటగిరీ కింద 17వ స్థానంలో ఉన్న హబ్ సంస్థగా యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్‌తో కలిసి వైవియు పరిశోధనలు చేయడానికి చేయడానికి స్పోక్ సంస్థగా అర్హత పొందింది. ఈ ప్రాజెక్టు కోసం యోగి వేమన విశ్వవిద్యాలయంలో రోగనిర్ధారణ, మెటబాలిక్, ఇన్ఫెక్షన్స్, అంటువ్యాధుల చికిత్సలు, వ్యాధి నిఘా యంత్రాంగంపై దృష్టి సారించే మొత్తం 22ప్రతిపాదనలను వివిధ విభాగాలలో కలిసి 27మంది అధ్యాపకులు సమర్పించారు. ప్రాజెక్టు నిధులతో పరిశోధనలు ప్రారంభించనున్నారు. ఈ సందర్భంగా వైవీయూ ప్రొఫెసర్ అల్లం శ్రీనివాసరావు మాట్లాడుతూ యోగి వేమన విశ్వవిద్యాలయాన్ని స్పోక్ సంస్థగా ఎంపిక చేయడం, ఆ తర్వాత ప్రతిష్టాత్మకమైన ఎఎన్ఆర్ఎఫ్-పిఏఐఆర్ గ్రాంట్‌ను అందించడం విశ్వవిద్యాలయంలో నాణ్యమైన బోధన, పరిశోధన ఉన్నత ప్రమాణాలకు కేంద్రంగా గుర్తింపు లభించిందని సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వైస్-ఛాన్సలర్‌తో పాటు మాజీ ఇన్‌చార్జి వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ కె. కృష్ణారెడ్డి, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ పి.పద్మ, ప్రిన్సిపల్ ప్రొఫెసర్ ఎస్.రఘునాథ రెడ్డి, ప్రాజెక్ట్ ఇన్వెస్టిగేటర్ డాక్టర్ ఎల్.సుబ్రహ్మణ్యం శర్మ, డీన్ ప్రొఫెసర్ ఎ.జి.దాము, డీన్ ఆర్ అండ్ డి ప్రొఫెసర్ చంద్రఓబుల రెడ్డి, ప్రొఫెసర్ దాక్షాయణి, ప్రొఫెసర్ ఎ.రామచంద్రారెడ్డి, పిఆర్ సెల్ డైరెక్టర్ డాక్టర్ పి.సరిత పాల్గొన్నారు.

## మూడోరోజు అగ్నిప్రమాదాలపై అవగాహన

**విశాలాంధ్ర-పోరుమామిళ్ల రూరల్:** అగ్నిమా పక వారోత్సవాల సంధర్భముగా మూడవ రోజు గురువారం పోరుమామిళ్ళ కేంద్రాధి కారి యస్. నజీర్ అహ్మద్ వారి ఆధ్వర్యంలో సిబ్బంది మరియు వాహనంతో బయలుదేరి పోరుమామిళ్ల పట్టణంలోని శ్రీ వైష్ణవి ఇంగ్లీ షు మీడియం హై స్కూల్ నందు అగ్ని ప్ర మాదాల గురించి వాటి వల్ల కలిగే ఆస్తి, ప్రాణ నష్టము గురించి కేంద్రాధి కారి వారు స్కూల్‌లోని విద్యార్థులకు యాజమాన్యం వారి బృందానికి తెలియజేస్తూ మరియు బహుళ అంతస్తుల భవనంలో అగ్ని ప్రమాదాలు జరి గినపుడు అందులో చికుకొన్న వ్యక్తులను ఎలా రక్షించవలేనో, మహిళా ఉపా ద్యాయులకు, విద్యార్థులకు గ్యాస్ ఫైర్ పట్ల అవగాహన కల్పించడమైనది. అగ్నిమాపక శాఖ వాహనము మరియు పరికరాలు పని చేసే విధానము వాటి ద్వారా విన్యాసాలు చేసి విద్యార్థులకు చూపించడం జరిగింది. కార్య క్రమంలో స్కూల్ ప్రిన్సిపాల్ రామక్రష్ణ, కేశవ, సిబ్బంది, అగ్నిమాపక సిబ్బంది వి.సుబ్బయ్య, సుహన్, సిద్దయ్య, మల్లికార్జున రెడ్డి, కేశవ, రవీంద్ర పాల్గొన్నారు.

## ఉపాధి కూలీల బకాయిలను వెంటనే విడుదల చేయాలని 21న కలెక్టరేట్ వద్ద ధర్నా

**- వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి అన్వేష్**

**విశాలాంధ్ర-బ్రహ్మంగారిమఠం:** మహాత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ లో పనిచేస్తున్న కూలీలకు 10వారాల నుండి పనులు చేసిన వారికి కేంద్ర, రాష్ట్ర ప్రభు త్వాలు పెండింగ్‌లో ఉన్న బకాయిలను వెం టనే చెల్లించాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి అన్వేష్, సిపిఎం మండల కార్యదర్శి గండి సునీల్ కుమార్ డిమాండ్ చేశారు. బుధవారం ఉదయం బ్రహ్మంగారిమఠం మండల పరిధిలోని సోమిరెడ్డి పల్లె పంచాయతీ లలో ఉపాధి పని ప్రదేశంలో పరిశీలించి కరపత్రాలను విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధి కూలీలు గతంలో లాగా సమ్మర్ అలివేన్సులు అమలు చేయాలని, అదేవిధంగా పనిముట్లు, మజ్జిగ, నీళ్లు, రవాణా ఖర్చులను యధావిధిగా అమలు చేయాలన్నారు. సకాలంలో వర్షాలు పడక పోవడం వలన కూలీలకు 200 రోజులు పని దినాలు కల్పించాలని, 600 రూపాయలు వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. 8 సంవత్సరాల నుండి పనిముట్లు వంద రోజులు పని పూర్తి చేసుకున్న కూలీలకు అమలు చేయలేదని వారు అన్నారు. సోమిరెడ్డిపల్లి రెవెన్యూ పొలంలో భూ కబ్జాదారుల వద్ద ఉన్న భూములను స్వాధీనం చేసుకోవడంతో రెవెన్యూ అధికారులు పూర్తిగా విఫలమయ్యారని వారన్నారు. ఒక్కొక్కరు 50 నుండి 100 ఎకరాల వరకు తగ్గకుండా స్వాధీనం చేసుకున్నారు. అదేవిధంగా ఎర్రంపల్లి చెరువు కూడా ఆక్రమించుకుంటున్నారన్నారు. ఇప్పటికే అక్రమానికి పూర్తిగా గురైందని వారన్నారు. విద్యుత్ అధికారులు ప్రభుత్వ భూములకు పట్టాలు లేకపోయినా భూకబ్జాదారులకు తొత్తుగా మారి విద్యుత్ కనెక్షన్లు అమర్చుతున్నారు. దాని వలన ప్రభుత్వ భూములన్ని అన్యకార్థమవుతున్నాయన్నారు. భూ కబ్జాదారుల వద్ద ఉన్న భూములను స్వాధీనం కోసం ఈ నెల 21వ తేదీన వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో జిల్లా కలెక్టరేట్ వద్ద ధర్నా ను జయప్రదం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం నాయకురాలు సుబ్బమ్మ సరోజనమ్మ, చిన్నక్క దస్తగిరి తదితరులు పాల్గొన్నారు.

## మఠంనికి 31ఎస్సీ కార్పొరేషన్ యూనిట్ మంజూరు

**విశాలాంధ్ర-బ్రహ్మంగారిమఠం:** మండలం లోని పరిధిలోనే 14 సచివాలయాలు ఉన్న ఎస్సీలకు జీవనోపాధి కొరకు యువతీ యువ కులు ఎస్సీ కార్పొరేషన్ ద్వారా రుణాలను వివిధ రకాల రుణాల కొరకు బి,మఠం మండలానికి 31 యూనిట్ ఎస్సీ కార్పొరేషన్ మంజూరైనట్లు మండల అభివృద్ధి అధికారి వెంగముని రెడ్డి ఒక ప్రకటన ద్వారా తెలి పారు. 2024,2025 సంవత్సరం నాటికి ఎస్సీలకు కార్పోరేషన్ రుణాలు రాష్ట్ర ప్రభు త్వం మంజూరు చేసిన మండలానికి 31 మంజూరు చేశారని వివిధ రకాల యూనిట్ కొరకు ఒక కోటి 26, 10 రూపాయలు నిధులు మంజూరు చేసిందని స్వయం ఉపా ధి కింద వివిధ రకాల బ్యాంకుల ద్వారా రుణాలు మంజూరు చేయడంతో బ్రహ్మం గారిమఠం ఆంధ్ర ప్రగతి బ్రాంచ్, స్టేట్ బ్యాం క్, యూనియన్ బ్యాంక్ బి,మఠం కెనడా బ్యాంకు బద్వేల్, స్టేట్ బ్యాంక్ బద్వేల్,ఆంధ్ర ప్రగతి బ్యాంకు ఇటుకలపాడు, బ్యాంకులకు వివిధ రకాల లోన్లు ఇవ్వడం జరుగుతుందని అరులైన వారు ఆన్ లైన్ ద్వారా దరఖాస్తులు చేసుకొని ఒక సెట్ క్యాస్ట్ ఇన్కమ్ రేషన్ కార్డు యూనిట్ మంజూరు ఆన్లైన్ దరఖాస్తు ఫారం కాపీలతో బ్రహ్మంగారిమఠం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో అందించాలని మండల అభివృద్ధి అధికారి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏవో, మల్లికార్జున విస్తరణ అధికారి ఈవోపీఆర్డి సురేష్ బాబు, ఎంపీడీ వో ఆఫీస్, జూనియర్ అసిస్టెంట్ సుజంద్ర పంచాయతీ కార్యదర్శులు సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### కబ్జాకు గురైన ప్రభుత్వ స్థలాలను రెవిన్యూ అధికారులు స్వాధీనం చేసుకోవాలి: సిపిఐ

**విశాలాంధ్ర-జమ్మలమడుగు:** మండలంలోని ఎస్. ఉప్పలపాడు, గుడంచెరువు తదితర గ్రామాలలో కబ్జాకు గురైన ప్రభుత్వ స్థలాలను అధికారుల స్వాధీనం చేసుకోవాలని సిపిఐ నాయకులు ప్రసాదు, రాంప్రసాద్, నాగేంద్రలు పేర్కొన్నారు. గురువారం జమ్మలమడుగు తాహసిల్దార్ శ్రీనివాసులు రెడ్డి కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వాలు మారినప్పుడల్లా ప్రభుత్వ స్థలాలను కబ్జా చేయడం పదేపటిగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇందుకు ఉదాహరణ గూడెం చెరువు గ్రామమని వాంన్నారు. విచ్చలవిడిగా ఎవరు పడితే వారు పదుల సంఖ్యలో బేస్మెంట్ వేసి కబ్జా చేశారని రెవెన్యూ అధికారులు మాత్రం కళ్ళుండి గుడ్డి వారిలా వ్యవహరించడం దుర్మార్గమన్నారు. అదేవిధంగా సాలె వారి ఉప్పలపాడు గ్రామంలో ప్రభుత్వ స్థలాలు అక్కడక్కడ ఆక్రమణకు గురయ్యాయని చర్మకారుల సొసైటీ స్థలం దేవుళ్లకు సంబంధించిన స్థలాలు పాతకాలపు బందల దొడ్డి ఇలా అనేకం కబ్జాకు గురవుతున్నాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు. జమ్మలమడుగు పట్టణంలో కొన్ని మున్సిపల్ స్థలాలు కబ్జాకు గురైనట్లు వారు తాహసిల్దార్‌కు వివరించారు. వెంటనే రెవిన్యూ అధికారులు కబ్జాలకు గురైన స్థలాలను గుర్తించి ప్రభుత్వ స్థలాలను స్వాధీన పరచుకోవాలన్నారు.

## ఘనంగా పాఠశాల వార్షికోత్సవం

**విశాలాంధ్ర-సుండుపల్లె:** విద్యార్థిని విద్యార్థులను ప్రభుత్వ బడుల్లో చేర్పించాలని మండల విద్యాశాఖ అధికారి వెంకటేష్ నాయక్, రాయవరం సర్పంచ్ షరీఫ్ లు తెలిపారు. గురువారం రాయవరం ప్రాథమిక ఉర్దూ పాఠశాలలో వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అన్ని వస్తువులతో పాటు మెరుగైన విద్యను అందిస్తున్న ప్రభుత్వ బడుల్లో విద్యార్థులను చేర్పించాలని కోరారు. తల్లికి వందనం తోపాటు బట్టలు పుస్తకాలు మధ్యాహ్న భోజన వసతిని ప్రభుత్వం కల్పిస్తుందని తెలియజేశారు. విద్యావంతులైన ఉపాధ్యాయులతో ఉన్న ఊరిలో విద్యను ప్రభుత్వం అందిస్తుందని ప్రతి విద్యార్థిని విద్యార్థి ప్రభుత్వ బడిలో చేరేలా తల్లిదండ్రులను ప్రోత్సహించాలని ఉపాధ్యాయులను కోరారు. విద్యార్థులను క్రమశిక్షణతో పెంచాలని, పాఠశాల నుండి ఇంటికి వచ్చిన తర్వాత విద్యార్థులు ఎటువంటి చెడు అలవాట్లకు లోను కాకుండా దూరంగా ఉండేలా చూడాలన్నారు. వేసవి సెలవుల్లో బోరు బావుల చెరువులు నది పరిసర ప్రాంతాల్లో ఈతకు వెళ్లి ప్రమాదాలు జరిగే అవకాశం ఉంది. పాటలు ఆడేటప్పుడు తల్లిదండ్రుల సంరక్షణలో ఉండేలా చూసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పిఆర్టియు మండల అధ్యక్షుడు నాగరాజు నాయక్, ఆరిఫుల్ల పాల్గొన్నారు.

## ఆపదలో ఆదుకొనే రక్త దాత సుఖీభవ

**విశాలాంధ్ర-లక్కిరెడ్డిపల్లి:** రాష్ట్ర రవాణా, క్రీడా యోజన శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి ఆదేశాల మేరకు న్యాయవాది వేల్పుల సిద్దయ్య సహకారంతో తెలుగు యువత అధ్యక్షుడు ఫకీరయ్య ఆధ్వర్యంలో అత్యవసర పరిస్థితులలో ఆపరేషన్ కోసం రాయచోటి గవర్నమెంట్ హాస్పిటల్‌లో సీరియస్‌గా ఉన్నటువంటి పరిస్థితిలో లక్కిరెడ్డిపల్లి వాస్తవ్యులు వేల్పుల సుధాకర్ 15సార్లు రక్త దానం చేసిన ఘనత స్వంత ఖర్చులతో వచ్చి రక్త దానం చేసే మంచి మనస్సు గలవారు. ఒక ప్యాకెట్, గవర్నమెంట్ హాస్పిటల్ లో దీప బ్లడ్ బ్యాంక్ నుంచి ఇప్పించడం మరియు ఎక్స్ఛేంజ్ చేసి మరొక ప్యాకెట్ స్వచ్ఛందంగా ఇచ్చి లక్కిరెడ్డిపల్లి లో అన్నా మౌలా అను అతని భార్యకు రెండు ప్యాకెట్లు రక్తాన్ని ఎక్కించడం జరిగింది డాక్టర్లు సకాలంలో రక్తాన్ని అందించినందుకు ప్రమాదం నుంచి బయట పడ్డారు అని అలాగే సుధాకర్‌కి, రాముడన్నకు ధన్యవాదాలు తెలియజేశారు.

## ఉద్యోగుల సమస్యలపై ప్లే కార్డుల ప్రదర్శన

**విశాలాంధ్ర-ప్రొద్దుటూరు:** ఏపిపిటిడి(ఆర్టీసీ) ఉద్యోగుల సమస్యల కొరకు గురువారం ఎన్ఎంయూ నాయకులు, ఉద్యోగులు ఆర్టీసి గ్యారేజీ ఆవరణంలో ప్లే కార్డుల ప్రదర్శణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సంధర్భంగా డిపో కమిటి నాయకుడు భాను ప్రకాష్ మాట్లాడుతూ రాష్ట్ర కమిటి పిలుము మేరకు మూడవ సారి ప్లే కార్డుల ప్రదర్శణ నిర్వహిస్తున్నామన్నారు. ఉద్యోగుల భద్రత 1/2019 సర్క్యులర్‌ను అమలు చేయ్యాలన్నారు. అక్రమ సస్పెన్షన్లను, అక్రమ రిమూవల్స్ ఆపాలి అన్నారు. గత నాలుగు సంవత్సరాలుగా ఆగిపోయిన ప్రమోషన్లు వెంటనే ఇవ్వాలని, గ్యారేజీ ఉద్యోగుల అపరిస్కృత సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరారు. మహిళా ఉద్యోగులకు ప్రభుత్వం జీవో ప్రకారం పిల్లల సంరక్షణ సెలవు మంజూరు చేయాలని, నాన్ ఆపరేషన్ ఉద్యోగుల పెండింగ్ సమస్యలను వెంటనే పరిష్కరించాలన్నారు. ఉద్యోగుల అనారోగ్య సెలవులకు పూర్తి జీతం చెల్లించాలని, ఈ.హెచ్.ఎస్ స్థానంలో పాత వైద్య విధానాన్ని అమలు పరచాలని, ఎలక్ట్రిక్ బస్సులను ప్రభుత్వం ద్వారా లేదా సంస్థ ద్వారా కొనాలన్నారు. 114జీవోలో పొందుపరిచిన మేరకు నైట్ అవుట్ అలవెన్సను 150 నుంచి 400వరకు చెల్లింపు చేయాలని, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు సమస్త పరంగా వేతనాలు చెల్లించాలన్నారు. ఏపీఎస్ ఆర్టీసిలో ఉన్న విధానాన్నే క్యాడర్ స్ట్రెంత్ అమలు చేయాలన్నారు. తీవ్రమైన అనారోగ్య కారణం కారణాలతో బాధపడుతున్న ఉద్యోగులకు ఓడీలను కేటాయించాలని తెలిపారు. ఉద్యోగుల అవసరాన్ని బట్టి ఈ.ఓ.ఎల్ మంజూరు చేయాలని, పారదర్శకమైన ట్రాన్స్‌ఫర్స్ పాలసీని అమలు చేయాలన్నారు. ఆఫీస్ సిబ్బంది దీర్ఘకాలిక సమస్యలను పరిష్కరించాలని తెలిపారు. రిటైర్డ్ ఉద్యోగుల దంపతులకు సూపర్ లగ్జరీ బస్సులో ప్రయాణాలను అనుమతించాలన్నారు. అనంతరం డిపో ఆవరణంలో ప్లే కార్డులతో ప్రదర్శణ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జోనల్ కంపెనీ నాయకులు వైఆర్‌కె రెడ్డి సూర్యనారాయణ, గ్యారేజ్ సెక్రటరీ అశోక్‌కుమార్, జోనల్‌నాయకులు, డిపో నాయకులు, ఆర్టీసి ఉద్యోగులు పాల్గొన్నారు.

## స్వచ్ఛభారత్ పనులను పరిశీలించిన కేంద్ర బృందం

**విశాలాంధ్ర-చెన్నూరు:** మండలంలోని కొండపేట గ్రామంలో స్వచ్ఛభారత్ స్వచ్ఛ సంకల్ప్‌లో భాగంగా జరిగిన పనులను గురువారం స్వచ్ఛభారత్ మిషన్ డైరెక్టర్ దేవి రెడ్డి స్వప్న, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఊర్మిళాదేవిలు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు స్వచ్ఛభారత్ అమలు తీరు అడిగి తెలుసుకున్నారు. అలాగే అందిస్తున్నారా గ్రామాల పరిశుభ్రత, ఇళ్లలోనే చెత్తాచెదారం ఏం చేస్తున్నారు, హరిత రాయబారుల పనితీరు గురించి ఆరా తీశారు. వర్మి కంపోస్టులలో తయారవుతున్న ఎరువులను విక్రయిస్తున్నారా రైతులకు లాభసాడిగా ఉన్నాయా అన్న విషయాలపై అడిగి తెలుసుకున్నారు. అంతేగాక గ్రామంలోని ప్లాస్టిక్ వ్యర్థాలు ఎక్కడ వేస్తున్నారు అని కూడా వారు అడిగి తెలుసుకున్నారు. అనంతరం కొండపేట చెన్నూరు లోని ఎస్ డబ్ల్యూ పిసిలను వారు పరిశీలించారు. గ్రామపంచాయతీలు ఆర్థికంగా బలోపేతం కావాలంటే ప్రతి ఒక్కరూ పన్నులు చెల్లించాలని వారు సూచించారు. ప్రతి గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా దిద్దుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. పంచాయతీ అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని కేంద్ర బృందం సభ్యుల దృష్టికి తీసుకురాగా ఇక్కడి పరిస్థితులను కేంద్ర ప్రభుత్వానికి పంపుతామని వారు తెలిపారు. కార్యక్రమంలో జడ్పీ సీఈఓ ఓబులమ్మ, జిల్లా పంచాయతీ అధికారి రాజ్యలక్ష్మి, ఎంపీడీవో కిరణ్ మోహన్ రావు, ఏపీ ఓ శైలజ, ఎంపీపీ చీర్ల సురేష్ యాదవ్, పంచాయతీ కార్యదర్శులు రామ సుబ్బారెడ్డి, జగదీష్ రెడ్డి, సర్పంచ్ తుంగ చంద్రశేఖర్ యాదవ్, మన్యం మోహన్ రెడ్డి సుధాకర్ రెడ్డి, సచివాలయ సిబ్బంది, పలువురు హరిత రాయబారులు పాల్గొన్నారు.

## ధర్నాను విజయవంతం చేయండి

**విశాలాంధ్ర-ప్రొద్దుటూరు:** ఆంధ్రప్రదేశ్‌లో రాయలసీమకు చెందిన మరీ ముఖ్యంగా కేసీ కెనాల్ ముఖ్యమైన అయినటువంటి గుండ్రేవుల ప్రాజెక్ట్ కోసం మరియు రాజోలి రిజర్వాయర్ కోసం ఆళ్లగడ్డ ధర్నాను విజయవంతం చేయాలని రాయలసీమ పరిరక్షణ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ములపాకు ప్రతాప్ రెడ్డి, రాయలసీమ విధ్యార్థి సమితి అధ్యక్షుడు శ్రీహరిలు ఒక ప్రకటనలో తెలిపారు. ఆంధ్రాలో పలు ప్రాజెక్టులు ఇప్పటికే రెండు పంటలకు నీటి స్థిరీకరణ జరిగాయని కానీ రాయలసీమలో ఒక్క పంటకు కూడ నీళ్లు లేక ఇబ్బంది పడుతున్నారని, కనీసం తాగునీళ్లకు కూడ ఇబ్బంది ఉందని, కేసీ కెనాల్ పరిధిలో తుంగభద్ర డ్యాం నుండి కేసీకెనాల్‌కు నీటి కేటాయింపులు ఉన్నాయనీ, కానీ తుంగభద్ర డ్యామ్‌లో నీళ్లు ఉన్నా కూడ కేసీ కెనాల్‌కి సకాలంలో నీటి విడుదల జరగడం లేదని, కేసీ కెనాల్ కోసం రైతులు ఉద్యమించాల్సిన అవసరం ఉందని తెలిపారు.

### కాంగ్రెస్ కమిటీ కొత్త కార్యవర్గం

**విశాలాంధ్ర-కడప కలెక్టరేట్:** జిల్లా కాంగ్రెస్ కమిటీకి కొత్త కార్యవర్గాన్ని నియమిస్తూ పీసీసీ అధ్యక్షురాలు వైఎస్. షర్మిలా రెడ్డి ఆమోదించిన ఆదేశాలను, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఎన్ డి విజయ జ్యోతి గురువారం కమిటీ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా నియమితులైన కమిటీ సభ్యుల వివరాలు ఇలా ఉన్నాయి. ఉపాధ్యక్షులుగా టీ.సుబ్రమణ్యం, సిరాజుద్దీన్, కె.ప్రసాద్ గౌడ్, ప్రధాన కార్యదర్శులుగా సయ్యద్ గౌస్ పీర్, సులోచనమ్మ, వై.అచ్యుత రాజు, పి.శివరెడ్డి, కార్యదర్శులుగా కెబీ ఏకాదశి రెడ్డి, పి.చిన్న వెంకట స్వామి, ఎస్.అమరనాథ్ రెడ్డి, ఎ.యల్లయ్య, జి.రమేశ్ తదితరులు ఉన్నారు. ఈ సందర్భంగా ఎన్నికైన కమిటీ సభ్యులందరూ పార్టీ పటిష్టత కోసం నిబద్ధతతో పనిచేస్తామని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### పిల్లల పట్ల తల్లిదండ్రులు జాగ్రత్తలు పాటించాలి: ఎస్ఐ

**విశాలాంధ్ర-అట్లూరు:** మండలంలోని పిల్లల పట్ల తల్లిదండ్రులు జాగ్రత్తలు పాటించాలని అట్లూరు ఎస్సై రామకృష్ణయ్య తెలిపారు. ప్రస్తుతం వేసవి సెలవులు వస్తున్న తరుణంలో, చిన్నారులు, యువకులు, బావులు, గుంటలు, చెరువులు, సగిలేరుల వద్దకు ఈతకు వెళ్లే పరిస్థితులు ఉన్నట్లు, తల్లిదండ్రులు పిల్లల పట్ల ఎటువంటి ప్రమాద సంఘటనలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.

### పేకాట రాయుళ్ల అరెస్ట్

**విశాలాంధ్ర-ముద్దనూరు:** మండల పరిధిలోని కోసినేపల్లె గ్రామంలో చికిచెట్లలో పేకాట ఆడుతున్న ఆరుమందిని అరెస్ట్ చేసి వారి వద్దనుండి రూ.10,150 నగదు, 52 పేక ముక్కలను స్వాధీన పరచుకొని కేసు నమోదు చేశామని ఎస్ఐ మైనుద్దీన్ తెలిపారు.

### కౌన్సిలర్‌కు పరామర్శ

**విశాలాంధ్ర-అట్లూరు:** బద్వేల్ మున్సిపాలిటీ 17వ వార్డు కౌన్సిలర్ దుద్దుకుంట సత్యం ఇటీవల హైదరాబాదు నందు యాక్సిడెంట్ జరిగినది. విషయం తెలుసుకున్న బద్వేల్ నియోజకవర్గ వైసీపీ అదనపు సమన్వయకర్త సల్లేరు విశ్వనాథరెడ్డి, ముఖ్యనాయకులు పరామర్శించడం జరిగింది. అనంతరం వారి కుటుంబానికి పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. బద్వేల్ నియోజకవర్గ అదనపు సమన్వయకర్త విశ్వనాధ్ రెడ్డి వెంట తిప్పనపల్లి సర్పంచ్ గోపాల్ రెడ్డి, యువ నాయకుడు కామిరెడ్డి సుధాకర్ రెడ్డి,జమ్మన వేణుగోపాల్ రెడ్డి, గంగసాని రాజగోపాల్ రెడ్డి, రామ సుబ్బారెడ్డి, కోటపాడుసుబ్బారెడ్డి, తదితం నాయకులు పాల్గొన్నారు.

### 21న వక్ఫ్ సవరణ బిల్లును వ్యతిరేకిస్తూ శాంతి ర్యాలీ

**విశాలాంధ్ర-పులివెందుల:** ఈ నెల 21వ తేదీ సోమవారం వక్ఫ్ సవరణ బిల్లును వ్యతిరేకిస్తూ శాంతియుత ర్యాలీ కార్యక్రమం నిర్వహించనున్నట్లు జామియతుల్ అన్సర్ ముస్లిం మైనార్టీ సేవ కమిటీ అధ్యక్షులు షేక్ గౌస్పీర్ తెలిపారు. ఆ మేరకు ఆయన పులివెందుల పట్టణంలో మర్కస్ మసద్‌లో ముస్లిం మత పెద్దలతో గురువారం సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తెచ్చిన వక్ఫ్ సవరణ బిల్లును వ్యతిరేకిస్తూ సోమవారం శాంతియుత భారీర్యాలీ నిర్వహిస్తున్నామన్నారు. సోమవారం ఉదయం 9గంటల నుండి మక్కా మసీదు, వైయస్సార్ సర్కిల్ మీదుగా తహశీల్దార్ కార్యాలయం వరకు భారీ ర్యాలీ చేసి తమ నిరసన కార్యక్రమం తెలియజేస్తామన్నారు. మతాలకు అతీతంగా పార్టీలకు అతీతంగా మానవత దృక్పథంతో మేధావులు, కులపెద్దలు కార్యక్రమంలో పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయవలసిందిగా కోరారు. కార్యక్రమంలో మైనార్టీ నాయకులు నూరుల్లా, రాష్ట్ర నూర్భాష సంఘం ఓతుర్ రసూల్, మదీనా మసీద్ ముత్తవలి సత్తార్, మహమ్మదీయ మసీదు ముత్తవలి భాషా ఫిర్దోస్, మసీదు బాబాఫకృద్దిన్‌చ ఎలక్ట్రిషన్ ప్రెసిడెంట్ సుబహాన్, గఫూర్,చాంద్ బాషా, వలీ హాజిసాబ్ తదితరులు పాల్గొన్నారు.

## దళితుల అబివృద్ధికి కట్టుబడి వున్న ముఖ్యమంత్రి-టిడిపి

**విశాలాంధ్ర - రైల్వేకోడూరు :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు దళితుల అబివృద్ధికి కట్టుబడి అహర్నిశలు శ్రమిస్తున్నారని తెలుగు దేశం పార్టీ సాంస్కృతిక విభాగం రాష్ట్ర అధ్యక్షులు పంతగాని నరసింహప్రసాద్ పేర్కొన్నారు. గురువారం మధ్యాహ్నం కోడూరు టౌన్ సూర్యనగర్ లోని తన ఛాంబర్లో పాత్రికేయుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ షెడ్యూల్ కులాలన్నింటికీ విద్య, వైద్యం, ఉద్యోగాలలో సమాన న్యాయమైన అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా ఎస్సీ వర్గీకరణ అమలు చేసేందుకు కూటమి ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుందన్నారు. షెడ్యూల్ కులాలందరూ కలసి మెలసి ఐక్యంగా ముందుకు పోదామని పిలుపునిచ్చారు. 2011 జనాభా లెక్కల ప్రకారం రిజర్వేషన్ల ను ప్రతిపాదించిందన్నారు. భవిష్యత్తులో జనాభా లెక్కల తరువాత వర్గకరణను జిల్లాల వారీగా అమలు చేయాలని మంత్రివర్గం నిర్ణయించిందన్నారు. రెల్లి ఉపకులాలకు 1 శాతం రిజర్వేషన్,మాదిగ ఉప కులాలకు 6.5 శాతం రిజర్వేషన్లు, మాల ఉప కులాలకు 7.5 శాతం రిజర్వేషన్ కల్పించడానికి నిర్ణయించారన్నారు. వర్గీకరణ అమలులో భాగంగా 200 పాయింట్ల రోస్టర్ వ్యవస్థను అనుసరించనున్నారన్నారు. మూడు కేటగిరీలలో ఎవరికి అన్యాయం జరగదు అందరికీ సమాన న్యాయం లబిస్తుందన్నారు. ఈ సమావేశంలో టీడీపీ నాయకులు బండారు శివయ్య, కస్తూరి దినేష్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ జిల్లా సెక్రటరీ అమర్నాథ్ రెడ్డి నియామకం

**విశాలాంధ్ర -బ్రహ్మంగారిమఠం :**కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు వైయస్ షర్మిల ఆదేశాల మేరకు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు యన్ డి విజయ జ్యోతి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యవర్గ నియామకాన్ని గురువారం చేపట్టారు. అందులో భాగంగా బ్రహ్మంగారి మఠం మండలానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అమర్నాథ్ రెడ్డిని కాంగ్రెస్ పార్టీ జిల్లా సెక్రటరీగా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు ఈ నియామక పత్రాన్ని జిల్లా అధ్యక్షురాలు యన్ డి విజయ జ్యోతి చేతుల మీదగా కడప కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పార్టీ ముఖ్య నేతల మధ్య వారికి అందజేశారు. ఈ సందర్భంగా అమర్నాథరెడ్డి మాట్లాడుతూ నా పైన నమ్మకం ఉంచి నాకు ఎంతటి బాధ్యతను అప్పజెప్పిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు వైఎస్ షర్మిలకి జిల్లా అధ్యక్షురాలు విజయ జ్యోతి కి కాంగ్రెస్ పార్టీ మాజీ మంత్రివర్యులు తులసి రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పిసిసి ప్రధాన కార్యదర్శి పట్టాన్ మహమ్మద్ అలీ ఖాన్ పులివెందుల ఇంచార్జ్ ధ్రువ కుమార్ రెడ్డి జమ్మలమడుగు కమలాపురం సమన్వయకర్త శివ మోహన్ రెడ్డి అశోక్ కుమార్ రెడ్డి రాష్ట్ర మైనార్టీ వైస్ చైర్మన్ సయ్యద్ ఖాన్ మైనుద్దీన్ శ్యామలమ్మ గౌరీదేవి స్టేట్ ప్రధాన కార్యదర్శి రఫిక్ ఖాన్ హరిప్రసాద్ సంజయ్ కాంత్ ముబారక్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులలో చైతన్యం తీసుకువచ్చిన ఫైర్ సిబ్బంది

**విశాలాంధ్ర - రైల్వేకోడూరు :** అగ్ని ప్రమాదాలు సంభవించిన సమయంలో అగ్ని ప్రమాదాల నుంచి ప్రాణాలతో ఎలా బయట పడాలి అనే దానిపై ఫైర్ ఆఫీసర్ కె. విజయ్ కుమార్ విద్యార్థులలో అవగాహన కల్పించారు. అగ్నిమాపక వారోత్సవాలు ప్రారంభమైన నాలుగవ రోజు గురువారం కోడూరు టౌన్ లో న్యూ క్రిష్ణానగర్‌లోని రవీంద్రభారతి హైస్కూల్‌లో అవగాహన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఫైర్ ఆఫీసర్ మాట్లాడుతూ అగ్నిప్రమాదం సంభవించిన సమయంలో భయపడకుండా ప్రమాదం నుండి మెలకువల ద్వారా ప్రాణాల నుంచి బయటపడే విధానాలపై డెమో ద్వారా విద్యార్థులలో చైతన్యం తీసుకువచ్చామన్నారు. ఈ కార్యక్రమంలో ఫైర్ సిబ్బంది శేషయ్య, కిరణ్ కుమార్, నవీన్ కుమార్, ప్రదీప్ కుమార్, గురుప్రశాంత్, సురేష్, హెూంగార్డులు వెంకటేష్ రాజు, పవన్ కుమార్ రెడ్డి విద్యార్థులలో చైతన్యం తీసుకువచ్చారు.

## జిల్లా డీసీసీ సెక్రటరీగా ఎల్లయ్య

**విశాలాంధ్ర-ప్రొద్దుటూరు:** ప్రొద్దుటూరు నియోజికవర్గం లోని 9వ వార్డుకు చెందిన అప్పపోగుల ఎల్లయ్యను కడప జిల్లా డీసీసీలో సెక్రటరీగా నియమించాలని సిఫారసు చేయగా డీసీసీ అధ్యక్షురాలు విజయజ్యోతి సానుకూలంగా స్పందించి ఆమోదించారు. ఈ సంధ ర్భంగా డీసీసీ సెక్రటరీగా ఎల్లయ్యకు నియామక పత్రాన్ని ప్రొద్దుటూరు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఇర్ఫాన్ బాష అందజేశారు.

## ఘనంగా పాఠశాల వార్షికోత్సవ వేడుకలు

**విశాలాంధ్ర-కొండాపురం:** కొండాపురంలోని శివసాయి గ్లోబల్ హైస్కూల్ నందు గురువారం పాఠశాల 25వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు పాఠశాల కరస్పాండెంట్ సాంబ శివయాదవ్, హెడ్ మాస్టర్ కిశోర్‌కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం లో మండల విద్యాశాఖ అధికారులు ఓబులేసు, రామయ్య, కొండాపురం సర్కిల్ ఇన్‌స్పెక్టర్ మహమ్మద్ రఫీ, సబ్ ఇన్‌స్పెక్టర్ ప్రతాప్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ పాఠశాల దశలో విద్యార్థులు మంచి నడవడికతో, సత్ప్ర వర్తనతో మెలగాలని, ఉపాధ్యాయులు, పెద్దలతో గౌరవం కలిగి ఉండాలని సూచించారు. ఇష్టపడి చదువుకోవాలని, విద్యార్థులు స్నేహపూర్వకంగా మెలుగుతూ చెడు అలవాట్లకు దూరంగా ఉండాలన్నారు.

## ప్రొద్దుటూరులో చోరీ..ఒకేసారి 4 ఇళ్లల్లో దోపిడీ

**విశాలాంధ్ర-ప్రొద్దుటూరు:** ప్రొద్దుటూరు రూరల్ పరిధిలోని బొల్లవరం వెంకటేశ్వర స్వామి దేవాలయం సమీపంలోని నరాల బాలిరెడ్డి కాలనీలో గల ఇళ్లల్లో దోపిడి దొంగలు చోరికి పాల్పడ్డారు. గురువారం తెల్లవారుజామున దుండగులు ఈ చోరీకి పాల్పడ్డారు. శేఖర్ రెడ్డి కుమారుని వివాహ అనంతరం మల్లిపెల్లికి కర్నూలు జిల్లా నంద్యాలకు బుధవారం ఉదయం బయలుదేరారు. అలాగే అదేవీధిలో ఉన్న ఎస్ఐ ధనుంజయ కుటుంబం తిరుపతికి వెళ్లారు. అలాగే బాలిరెడ్డి దంపతులు బంధువుల ఇంటికి వెళ్లడంతో ఇదే అదునుగా దుండగులు ఇళ్లకు తాళం వేయడం గమనించడంతో దోపిడికి పాల్పడ్డారు. రోడ్డుకు ఆనుకొని ఉన్న నర్రం శేఖర్ రెడ్డి కుటుంబ సభ్యులు మల్లి పెల్లికి వెళ్లడంతో వేనుక ఉన్న వాకిలి గోడను తొలగించి ఇంటిలో ఉన్న బంగారు నగలు, నగదు దోపిడి చేశారు. బాలిరెడ్డి ఇంటి ఆవరణంలోని సీసీ కెమెరాలు పగులగొట్టి, హార్డ్ డిస్కను దొంగలించారు. విశయం తెలుసు కున్న చుట్టుప్రక్కల వారు సమాచారం అందించడం నర్రం శేఖర్ రెడ్డి కుటుంబసభ్యులు ప్రొద్దుటూరుకు చేరుకొని బంగారు నగలు, నగదు, వెండి నగదు దోపిడీకి గురైనట్లు తెలిపారు. వెంటనే రూరల్ సీఐ సిబ్బంది అక్కడికి చేరుకొని దోపిడి జరిగిన సంఘటనను పరిశీలించారు. కడప క్లూస్ టీంకు సమాచారం ఇవ్వడంతో కడప నుండి డాగ్ స్క్వాడ్‌ను రప్పించి, పరిశీలించగా దుండగులు దోపిడి చేసి బైపాస్ రోడ్డులో పరారి అయినట్లు తెలిపారు. దోపిడి దొంగలను పట్టుకునేందుకు ప్రత్యేక టీంను ఏర్పాటుచేస్తున్నట్లు డీఎస్పీ పుతి భావన తెలిపారు.

## అగ్ని ప్రమాదాలపై అవగాహన

**విశాలాంధ్ర-ప్రొద్దుటూరు:** అగ్నిమాపక వారోత్సవాలలో భాగంగా 4వ రోజు స్థానిక మున్సిపల్ హైస్కూల్‌లో అగ్నిమాపక శాఖ అధికారులు విద్యార్థులకు అవగాహణ కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా విద్యార్థులు ఎక్కడైనా అగ్ని ప్రమాదంలో చిక్కుకున్నట్లు అయితే మంటలతో వాటి పొగ వెలువడుతుంది కావున పొగ కణాలు పీల్చకుండా మన దగ్గర ఉన్న చేతి రుమాలు లేదా టవల్‌ను నీటితో తడిపి పొగ కణాలు పీల్చకుండా ప్రాణాలు రక్షించుకోవచ్చని తెలిపారు. అదేవిధంగా ప్రమాదంలో ఎవరైనా గాయపడితే గాయపడిన వారిని ఆంబులెన్స్ వరకు తీసుకెళ్లే రెస్క్యూ పద్ధతులు(హ్యూమన్ క్లచ్ పద్ధతి, సింగిల్ హ్యాండ్, డబుల్ హ్యాండ్, ఫోర్ హ్యాండ్, క్లాత్, క్రాటిల్, బ్లాంకెట్ మొదలగు పద్ధతులు వివరించారు. వేసవి సెలవులు వస్తున్నాయి కావున విద్యార్థులు ఈతకు వెళ్లే సమయంలో పెద్దవారిని వెంట పెట్టుకొని వెళ్లాలని లేదా అందుబాటులో పొడవాటి తీసుకొని లేదా కర్ర గాని దగ్గర ఉంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అగ్నిమాపక అధికారి రఘునాథ్ రెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు గుర్రప్ప, అగ్నిమాపక సిబ్బంది, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఎస్సారైటీలో గెస్ట్ లెక్చర్

**విశాలాంధ్ర-ప్రొద్దుటూరు:** సాయి రాజేశ్వరి ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఇంజనీరింగ్ కళాశాలలో గురువారం డేటా స్ట్రక్చర్స్ అనే అంశం పైన ఎన్ఐటి వరంగల్ సిఎస్ఈ డిపార్ట్‌మెంట్ ప్రొఫెసర్ ఆర్.బి.వి సుబ్రమణ్యం గారిచే మొదటి సంవత్సరం సీ.ఎస్.ఈ మరియే ఏఐఅండ్ఎంఎల్ విద్యార్థులకు గెస్ట్ లెక్చర్ నిర్వహించినట్లు ప్రిన్సిపాల్ డా.పాండురంగన్ రవి తెలిపారు. గెస్ట్ లెక్చర్‌లో భాగంగా ప్రొఫెసర్ మాట్లాడుతూ విద్యార్థులకు డేటా స్ట్రక్చర్ రియల్ టైమ్ అప్లికేషన్స్ వినియోగించి అరిఫిషల్ ఇంటలిజెన్స్ సిస్టమ్ డెవలపింగ్, సాఫ్ట్‌వేర్ ఇండస్ట్రీస్‌లో డేటా స్ట్రక్చర్స్ అల్గారిథమ్స్ ప్రాముఖ్యతను అలాగే క్లిష్టమైన సమస్యలను డేటా స్ట్రక్చర్స్ అల్గారిథమ్స్ ఉపయోగింగి సమ్యల పరిష్కారం తెలుసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సీ.ఎస్.ఈ హెచ్ఓడి డా.వై. సుబ్బారెడ్డి, కో ఆర్డినేటర్ సునీల్, చైర్మెన్ బసిరెడ్డి రాజేశ్వర్ రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ వీరకుమార్ రెడ్డి, కరస్పాండెంట్ వీరకళ్యాణ్ రెడ్డి పాల్గొన్నారు.

## రేపు శాంతియుత భారీ ర్యాలీ

**విశాలాంధ్ర-ప్రొద్దుటూరు:** కేంద్ర ప్రభుత్వం తెచ్చిన రాజ్యాంగ విరుద్ధమైన వక్ఫ్ చట్టాన్ని వ్యతిరేకిస్తూ రేపు శనివారం 9:30గంటలకు స్థానిక 1టౌన్ వద్ద నున్న ముబారక్ షాది మంజిల్ వద్ద నుండి భారీగా శాంతియుత ర్యాలీ నిర్వహిస్తున్నట్లు ప్రొద్దుటూరు ముస్లిం జాయింట్ యాక్షన్ కమిటి నాయకులు తెలిపారు. ఈ సంధర్భంగా వారు ప్రెస్‌క్లబ్‌లో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడుతూ ఈ ర్యాలీలో ప్రొద్దుటూరు మరియు పరిసర ప్రాంతా లలోని ప్రజలు, ముస్లింలు, లౌకిక వాదులు, ప్రజాస్వామ్య వాదులు అందరూ కులమతాలకు అతీతంగా ఈ ర్యాలీలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జేఏసీ మెంబర్స్ తాజుద్దీన్, హిదాయతుల్లా, షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

## సిహెచ్‌వోలను క్రమబద్ధీకరించాలని నిరసన

**విశాలాంధ్ర-లక్కిరెడ్డిపల్లి :** వైద్య ఆరోగ్యశాఖలోని సీహెచ్‌ఓలుగా పని చేస్తున్న వారిని క్రమబద్ధీకరించాలని గురువారం కేంద్రాల వద్ద నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ శివ కుమార్ మాట్లాడుతూ గత 2 సంవత్సరాలుగా జీతాభాత్యాల విషయంలో ఎన్నో సమస్యలను ఎదుర్కొంటున్నామని, దీనికి సమబంధించి మా న్యాయమైన డిమాండ్ల సాధన కోసం చేపట్టిన నిరసన కార్యక్రమం లో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ శివకుమార్ భరత్ కుమార్ దీప్తి శివరంజని మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రీ స్కూల్ విద్యార్థులను ప్రాథమిక పాఠశాలలో చేర్పించండి

**విశాలాంధ్ర-లక్కిరెడ్డిపల్లె :** అంగన్వాడి కేంద్రాలలో ఐదు సంవత్సరాలు పూర్తి చేసుకున్న ప్రీస్కూల్ విద్యార్థులను ప్రాథమిక పాఠశాలలో చేర్పించాలని ఎంఈఓ చక్రే నాయక్ పేర్కొన్నారు. గురువారం మండలంలోని అనంతపురం ఈడిగపల్లి హరిజనవాడ, వడ్డేపల్లి గ్రామాలలో పర్యటించి అంగన్వాడి కేంద్రాలలో చదువుతున్న విద్యార్థులను ప్రాథమిక పాఠశాల జరిపించాలని ఉపాధ్యాయులకు పిల్లల తల్లిదండ్రులకు సూచించారు. ఐదేళ్లు పూర్తి చేసుకున్న విద్యార్థులను ప్రాథమిక పాఠశాలలో ఈనెల 21 తేదీ లోపు చేర్పించాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో మంచి నాణ్యమైన విద్యుత్ తో పాటు మధ్యాహ్ని భోజనం అన్ని సౌకర్యాలు ఉన్నాయని ఆయన తల్లిదండ్రులకు తెలియజేశారు. ఉచిత పాఠ్యపుస్తకాలు నోటు పుస్తకాలు , దుస్తులు అన్ని ప్రభుత్వ అందిస్తుందని ప్రతి విద్యార్థి ప్రాథమిక పాఠశాలలో చేర్పించాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సుబ్బరాయుడు , మనోహర్ అంగన్వాడి వర్కర్లు పాల్గొన్నారు.

## శశికుమార్ రెడ్డి మృతి అబిమానులకు తీరని లోటు

**విశాలాంధ్ర - రైల్వేకోడూరు :** అందరూ అభిమానించే వ్యక్తి కాంట్రాక్టర్ బత్తిన శశికుమార్ రెడ్డి ఆఖస్మికంగా మృతి చెందడం భాదాకరం. ఆయనను అభిమానించే అభిమానులకు అందరికీ తీరని లోటని కడప కుడ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ ఛైర్మెన్ తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి ముక్కా రూపానందరెడ్డి సతీమణి తెలుగు మహిళా నాయకురాలు ముక్కా వరలక్ష్మి ఆవేదన వ్యక్తం చేశారు. గురువారం రాఘవరాజుపురం గ్రామ పంచాయతీలోని శశికుమార్ రెడ్డి నివాసంలో జరిగిన పెద్దకర్మ కార్యక్రమానికి హజరై శశికుమార్ రెడ్డి చిత్రపటంపై పూలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో వరలక్ష్మి వెంట సింగమాల మల్లిఖార్జున రెడ్డి, బత్తిన వేణుగోపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.